జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 25 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 290 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:37 AM , సూర్యాస్తమయం : 06:01 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు

- రద్దుకు రాష్ట్ర హైకోర్టు నిరాకరణ
- తదుపరి విచారణ జనవరి 20వ తేదీకి వాయిదా

హైదరాబాద్,డిసెంబర్24(ప్రజాజ్యోతి): రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా

మిగతా 2లో..

## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా..

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్,డిసెంబర్24(ప్రజాజ్యోతి): తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు, ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని

మిగతా 2లో..



## మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

- బాహుబలి రాకెట్ ప్రయోజం విజయవంతం
- అమెరికా నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్
- ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు
- అంతరిక్షంలో ప్రపంచసహకారంతో ముందుడుగు
- ఇస్రోకు ప్రధాని మోడీ అభినందనలు..
- చంద్రబాబు, లోకేశ్ అభినందనల

తిరుపతి,డిసెంబర్24(ప్రజాజ్యోతి): భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు.

మిగతా 2లో..

# నేనున్నంత కాలం.. నీకు అధికారం కల్లే

- రాష్ట్రంలో బిఆర్ఎస్, కేసీఆర్ ఇక గత చరిత్రే
- కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు
- వరుస ఓటములు ఎదురయినా సిగ్గురాలేదా!?
- నన్నూ.. నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినా పట్టించుకోలే
- కేసులు పెట్టి జైలుకు తోసినా లాభం లేదని మిన్నకున్నా
- ఫామ్‌హౌజ్‌నే జైలుగా మార్చుకుని ఉంటున్నావని గుర్తుంచుకో
- నీలా పాస్‌పోర్టు బ్రోకర్ దందా చేసి పైకి రాలేదు
- సొంత చెల్లిని మెడబట్టి గెంటిన కెటిఆర్ నాపై విమర్శలా
- నీలాంటి వారిని చాలామందిని చూసా.. గుర్తుంచుకో
- కిందిస్థాయి నుంచి వచ్చి ముఖ్యమంత్రిని అయ్యా
- కొడంగల్ సభలో కేసీఆర్‌పై రేవంత్ ఘాటు విమర్శలు



మహబూబ్‌నగర్, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి): తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. మంతరిగా, కేంద్రమంత్రిగా, సిఎంగా పదేళ్లు పనిచేసిన కెసిఆర్ నాలుగు మంచి మాటలు చెప్పకుండా తోలు తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నీలాగా తిట్టుడు మొదలు పెడితే తట్టుకోలేవు కెసిఆర్ అంటూ హెచ్చరికలు చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం

మిగతా 12లో..



## పంచాయితీలకు నజరానా

- సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త
- పెద్ద పంచాయితీలకు పది, చిన్నవాటికి 5 లక్షల నజరానా
- నేరుగా విడుదల చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటన
- గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు
- గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన
- కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి
- కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి

మహబూబ్‌నగర్,డిసెంబర్24(ప్రజాజ్యోతి): గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉ ఒటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన

మిగతా 12లో..

## మేడారం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు

సంప్రదాయ గిరిజన పద్దతిలో పూజల నిర్వహణ



ములుగు,డిసెంబర్24(ప్రజాజ్యోతి): మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువు దీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు,

మిగతా 12లో..

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజినరీ నేత
- నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు
- రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమర్ గౌడ్

నిజామాబాద్,డిసెంబర్24(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో అత్యధిక కాంగ్రెస్ సర్పంచులు నిజామాబాద్ జిల్లాలోనే గెలుపొందారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకంగా ఉంటాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క జీవోను కూడా బహిర్గతం చేయలేదన్నారు.



మిగతా 12లో..

## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నిక్కృష్టపు మాటలు

రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా చలనం లేని సిఎం

సీఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా మండిపడ్డ కేటీఆర్



హైదరాబాద్,డిసెంబర్24(ప్రజాజ్యోతి): 2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపడ్డారు. నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నికృష్టపు మాటలు మాట్లాడుతున్నారని 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. 'జల హక్కులను కాపాడటం రేవంత్‌రెడ్డికి చేతకాదు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి..

మిగతా 12లో..

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే

బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు



మెదక్,డిసెంబర్24(ప్రజాజ్యోతి): సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని ఏకిపారేశారు. 'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. ఈ గెలుపు మామూలు గెలుపు కాదు, అద్భుతమైన గెలుపు. ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం దక్కలేదు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరు. కానీ ఓడిపోతామనే భయంతో రేవంత్‌రెడ్డి ఊరూరు తిరిగిండు. 'అందిరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన, ఆ చీరలు

మిగతా 12లో..

## తెలుగు రాష్ట్రాల్లో చలి కొరికేస్తోంది

రాత్రిపూట గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, డిసెంబర్24(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాలను చలి పులి భయపెడుతోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు

మిగతా 12లో..

## గుజరాత్ నుంచి తీసుకు వచ్చి పిల్లల విక్రయం

20మంది ముఠా సభ్యులను పట్టుకున్నాం

మాదాపూర్ డీసీపీ రితు రాజ్ వెల్లడి

సృష్టి తరహాలో మరో మోసం బట్టబయలు

పిల్లలను విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టు

హైదరాబాద్,డిసెంబర్24(ప్రజాజ్యోతి): చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితు రాజ్ మీడియా సమావేశంలో

మిగతా 12లో..

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

- లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడుల వంచుతాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక



కరీంనగర్,డిసెంబర్24(ప్రజాజ్యోతి): గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## సేవ్ ఆరావళి కోసం ఉద్యమించాలి !

ఇప్పటికే ప్రకృతి విధ్వంసం యధేచ్ఛగా సాగుతోంది. దేశంలో ప్రకృతిని రక్షించాలన్న బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజా అన్నట్లుగా ప్రజలు కూడా ఈ విధ్వంసంలో పాలుపంచుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, చిన్నచిన్న గుట్టలు మాయం అవుతున్నాయి. ఇసుకను తోడేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. దీని ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయి. దీనికతోడు విపరీతమైన ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ గుట్టలుగా పేరుకుపోతోంది. చెరువులు, నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నా ప్రభుత్వాల్లో చీమకుట్టినట్లుగా కూడా లేదు. దీంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రకృతి విధ్వంసం ఆపాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూడడమే గాకుండా ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాయి. ఆంధ్రాలో సముద్రతీరంలో ఉన్న మడ అడువులను ధ్వసం చేశార. అలాగే రుషికొండను ధ్వంసం చేసి జగన్ విలాసవంతమైన భవనాలు కట్టుకున్నాడు. కొల్లేరు సరస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ లో హుస్సేన్ సాగర్ కాలుష్య కాసారంగా మారింది. ఇవన్నీ కొన్ని మాత్రమే. ఎందరో ఆందోళనలు చేసినా, చిప్కో లాంటి ఉద్యమాలు వచ్చినా కదలిక రాకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేరళ విలయం చూసిన తరవాత కూడా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాఖండ్ విలయం చూసినా కొండలను విధ్వంసం చేయడం ఆపడం లేదు. తాజాగా ప్రకృతి నిర్మించిన రక్షణ కవచం ఆరావళి పర్వత శ్రేణులను కూడా విధ్వంసం చేసే కార్యక్రమం మొదలు కావడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అటవీ, జల, ఖనిజ ఇతర సహజ వనరులను అందిస్తూ.. నాలుగు రాష్ట్రాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్, రియల్ ఎస్టేట్ ముప్పు పొంచి వుంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకూ దాదాపు 700 కిలోమీటర్ల మేర విస్తరించివున్న ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక, ధూళిని అడ్డుకోవడంలో కీలకమైనవని ఫారెస్ట్ సర్వీ ఆఫ్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది. యూరోపియన్ దేశాల్లో ప్రకృతిని రక్షించేందుకు పాటుపడుతుంటే, మనం మాత్రం విధ్వంస రచన చేస్తున్నాం. మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.. వందల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ప్రపంచంలోనే అతి పురాతన మడత పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళిని విధ్వంసం చేసుకోవడమంటే మనదేశాన్ని మనం నాశనం చేసుకోవడమే. కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం పర్వత శ్రేణులను ధ్వంసం చేసే యత్నాలు అడ్డుకోవాల్సిందే. ఇక్కడ తవ్వకాలకు ఆమోదం తెలపడం అంటే పర్యావరణానికి, జీవ కారుణ్యానికే కాదు.. మానవ మనుగడకే ప్రమాదకరంగా భావించాలి. సామాజిక మాధ్యమ వేదికల్లో ఉత్తరాదిన ప్రారంభమైన 'సేవ్ ఆరావళి క్యాంపెయిన్' రోజురోజు కూ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఉత్తర భారతానికి పచ్చని పరుపులా ఉన్న ఆరావళిని కాపాడాలన్న హ్యాష్ ట్యాగ్‌లతో విద్యావంతులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అక్రమ మైనింగ్‌ను ఎలా చట్టబద్ధం చేస్తారని కేంద్రాన్ని నిలదీస్తున్నారు. పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం అనూహ్యంగా పెరిగిన పట్టణీకరణ, ఖనిజాన్వేషణలతో అడవుల్లో ముమ్మరంగా సాగుతున్న తవ్వకాలు, నివాస ప్రాంతాల విస్తరణ వల్ల హర్యానా, రాజస్థాన్‌లోని ఛార్ఖీ దాద్రి, భివాని జిల్లాల్లో పర్వతాలు ధ్వంసమై జీవవైవిధ్యం నాశనమైంది. ఒక్క రాజస్థాన్‌లోనే దాదాపు 25శాతం కొండలు హరించుకు పోయాయని 2018లోనే సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార సంఘం తేల్చిచెప్పింది. 25 వేలకుపైగా ఎకరాల్లో కొండలు కనుమరుగయ్యాయి. 2011-17 మధ్యలో ఆరావళి శ్రేణుల నుంచి 9.80 లక్షల టన్నుల ఖనిజ వనరులను అక్రమంగా తరలించారనేది కాగ్ నివేదిక తెలిపింది. మైనింగ్, రియల్ ఎస్టేట్ అక్రమాలపై నాలుగు వేలకుపైగా కేసులు న్యాయస్థానాల్లో మూలుగున్నాయి. హర్యానాలోని ఫరీదాబాద్ పరిసర ప్రాంతాల్లో ఖనిజ తవ్వకాలను 2002లోనూ, నాలుగు రాష్ట్రాల్లో తవ్వకాలను 2009లోనూ నిషేధిస్తూ సుప్రీంకోర్టు తీర్పులిచ్చినా అమలు చేసే బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయి. పర్వతాల స్వరూపం మార్చకూడదన్న సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు చుట్టూ మైనింగ్ జరుగుతుంటే ఎలా అమలవు తాయన్న ఆలోచన చేయడం లేదు. ఢిల్లీ నుంచి థార్ వరకూ ఎడారిగా మారుతుందని, భూగర్భ జలాలు అడుగంటతాయని, వాయు కాలుష్యంతో ఢిల్లీసహా ఆయా రాష్ట్రాల నుంచి వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందంటున్న పర్యావరణవేత్తల హెచ్చరికలు పాలకుల చెవికెక్కడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రారంభించిన ప్రధాని ఢిల్లీ నుంచి గుజరాత్ వరకూ అడవులు పెంచడమే లక్ష్యమన్నారు. వేలాది ఏళ్ళుగా పర్యావరణానికి పెట్టని కోటగా ఉన్న ఆరావళిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించడం, 'సేవ్ ఆరావళి'కి మద్దతు పలకడం మనందరి బాధ్యత. మన రాష్ట్రంలోనూ లేటరైట్, బాక్సైట్ తదితర విలువైన ఖనిజాలను తవ్వి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అత్యుత్సాహం చూపే పర్యావరణ వినాశక చర్యలకు అడ్డుకట్ట పడాలి. పర్యావరణ విధ్వంసం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు ప్రతిఘటించాలి. మనకెందుకులే అనుకుంటే రేపటి మనతరం అంతం కావడం ఖాయం.


## మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

మొదటిపేజీ తరువాయి..

డుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో



అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు. ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు



పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం3- ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశిరచిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. బాహుబలి రాకెట్ అని పిలువబడే ఎల్‌వీఎమ్3 - ఎమ్ రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ఈ రోజు విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోని శాస్త్రవేత్తలు, సిబ్బందికి రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు

మొదటిపేజీ తరువాయి..

డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు. అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక పక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యానించారు. 'నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది. జీహెచ్‌ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం కలిపి మొత్తం 300 డివిజన్లు గెలుస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ అంతటా ప్రచారం చేస్తా.. కాంగ్రెస్ పథకాలను వివరిస్తా అని దానం నాగేందర్ తెలిపారు. బీఆర్ఎస్



పార్టీలో గెలిచిన 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు దిశగా గులాబీ పార్టీ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అందరూ తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారు. ఈ క్రమంలో దానం నాగేందర్ మాత్రం తాను కాంగ్రెస్‌లో ఉన్నానని ఒప్పుకున్నారు. హైకమాండ్ నుంచి స్పష్టమైన హామీ రావడంతోనే దానం నాగేందర్ ఈ ప్రకటన చేశారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

### శిలాజ ఇంధనాల వాడకం కూడా ఓ కారణం
### నేను మూడ్రోజుల్లోనే ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డా
### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

న్యూఢిల్లీ,డిసెంబర్24(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు తన శాఖ కూడా ఒక కారణమనే విషయాన్ని అంగీకరిస్తున్నానని అన్నారు. బుధవారంనాడు ఢిల్లీలో మాజీ కేంద్ర సమాచార కమిషనర్ ఉదయ్ మాహూర్కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, భారతదేశం ఏటా రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధానాలను దిగుమతి చేసుకుంటోందని, ఇది కాలుష్యానికి ఒక కీలక కారణమవు తోందని అన్నారు. 'నేను ఇక్కడ



రెండ్రోజులుగా ఉంటున్నాను. దీంతో ఇన్‌పెక్షన్ బారినపడ్డాను. ఢిల్లీ తీవ్ర కాలుష్యం గుప్పిట్లో ఉంది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. పెద్దఎత్తున శిలాజ ఇంధనం వాడకమే ఇందుకు కారణమవుతోంది. మనం ప్రత్యామ్నాయ పరిష్కరాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రజలు వెనకాడుతున్నారు' అని గడ్కరి అన్నారు. బయో ఇంధనాల వాడకం ద్వారా స్వయం సమృద్ధి భారత్ దిశగా మనం ముందుకు వెళ్లలేమా అని గడ్కరి ప్రశ్నించారు. తాను 100 శాతం ఇథనాల్‌తో కారును వాడుతున్నానని, ఇది 60 శాతం ఎలక్ట్రిసిటీని జనరేట్ చేస్తోందని, పొల్యూషన్ అనేదే లేదని చెప్పారు. గతంలోనూ నితిన్ గడ్కరి ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతుండటంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎప్పుడు వచ్చినా రెండు మూడు రోజులే ఉంటానని, ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని అనుకుంటానని చెప్పారు. నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా..? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది. కేంద్ర మంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారును ఇప్పటికే నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. పెట్రోల్, ఇథనాల్‌ను కలిపి వినియోగించడాన్నే ఫ్లెక్స్‌ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దిల్లీ లో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. మంగళవారం అతి తీవ్రస్థాయికి దిగజారింది. బుధవారం ఉదయం కాస్త మెరుగుపడింది. ఇదిలాఉంటే.. గతంలోనూ ఆయన దిల్లీ కాలుష్యం గురించి మాట్లాడారు. 'నేను రెండు లేదా మూడు రోజులు మాత్రమే దిల్లీలో ఉంటాను. ఇక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని ఆలోచిస్తుంటా. నేను ముందే రిటర్న్ టికెట్లను బుక్ చేసుకుంటా' అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

## పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు

### పిపిపి విధానం దేశవ్యాప్తంగా అమలువుతోంది
### విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టాల్సిందే
### అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ
### స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్
### పౌరులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ
### స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధనపై సిఎం చంద్రబాబు

అమరావతి,డిసెంబర్24(ఆర్ఎన్ఎ): పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం.. పీపీపీ విధానంపై ముందుకేనని తేల్చి చెప్పారు. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కేంద్రం మార్గదర్శకాల మేరకు వీజీఎఫ్‌కు నిర్ణయం తీసుకున్నామన్నారు. వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం చొప్పున ఆర్థిక మద్దతు ఉంటుందని తెలిపారు. టెండర్ల పక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల వ్యవహారం కూటమి సర్కార్, వైసీపీ మధ్య తీవ్రమైన యుద్ధానికే తెరలేపింది.. పీపీపీ మోడ్‌ను వ్యతిరేకిస్తూ వైసీపీ పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహించి.. చివరకు కోటికి పైగా సంతకాలను గవర్నర్‌కు అందజేసిన విషయం విదితమే కాగా.. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మించనున్న మెడికల్ కాలేజీల టెండర్ల పక్రియపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైద్య విద్య, వైద్య మౌలిక సదుపాయాల కల్పన విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. టెండర్ల పక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు, బిడ్డర్స్ తో నేరుగా సంప్రదింపులు జరపాలన్న సూచన కూడా చేశారు. ఆదోని మెడికల్ కాలేజీ విషయంలో ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం ఖరారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కాలేజీ నిర్మాణం త్వరగా ప్రారంభమయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పీపీపీ



విధానం విజయవంతంగా అమలులో ఉందని గుర్తుచేసిన చంద్రబాబు.. ఏపీలో కూడా మెడికల్ కాలేజీలను అదే విధానంలో నిర్మించి, ప్రజలకు భారంలేకుండా మెరుగైన వైద్య విద్య అందిస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలకం. ఇందులో రాజీ లేదు. ఆలస్యం లేకుండా ముందుకు వెళ్లాలి. అని తేల్చి చెప్పారు సీఎం చంద్రబాబు నాయుడు.. సీఎం వ్యాఖ్యలతో టెండర్ల పక్రియ మరింత వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. వైద్య రంగ విస్తరణలో ప్రభుత్వం దూకుడుగా ముందుకెళ్తుండటంతో.. రాష్ట్రంలో వైద్య విద్యకు కొత్త ఊపు రానుంది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకోవాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానంలో వేగంగా పౌరులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. సుస్థిరాభివృద్ధితో పాటు స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు నిర్దేశించుకోవాల్సిన అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి సీఎస్ విజయానంద్‌తో పాటు జలవనరులు, రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ శాఖల మధ్య మెరుగైన సమన్వయం, తక్కువ వ్యయంతో ఇంధనం, విద్యుత్, రవాణా, నీటి భద్రత అందించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జీరో పావర్టీ, మానవ వనరుల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సాంకేతికత మేళవింపు తదితర అంశాల ఆధారంగా లక్ష్యాలపై అధికారులకు దిశానిర్దేశంచేశారు.

# సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా



- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష





**ఉట్నూర్, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ అసెంబ్లీ నియోజ కవర్గంలో నెలకొన్న నీటిపారు దల సమస్యలను ఆ శాఖ మం త్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలంగా ణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించేందుకు కృషి చేస్తానని ఖా నాపూర్ ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. బుధ వారం ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నీటి పా రుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారు లు పలు సమస్యలను ఎమ్మె ల్యే దృష్టికి తీసుకువచ్చారు. కడెం ప్రాజెక్టు ఎడమ కాలువ మ రమ్మత్తులపై, అడవి ప్రాంతాల ద్వారా ప్రవహించే కాల్వల మరమ్మతులకు అటవీశాఖ అధికారుల అనుమతుల ఇబ్బందులను ఎమ్మెల్యేకు సూచించారు. కడెం ప్రాజెక్టుకు మహార్దశతో పాటు, ఇతర సమ స్యలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్తానన్నారు. సదర్ మాట్, కడెం ప్రాజెక్టు నుండి చివరి ఆయకట్టు వరకు నీరు అందించి, రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూడాలని అ ధికారులకు సూచించారు.

# అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా నిర్మూలించాలి



- గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని అమలు చేయాలి
- సాయంత్రం సమయాలలో ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తూ, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా తనిఖీలు చేపట్టాలి
- గంజాయి, గుడుంబా మాదక ద్రవ్యాలు లేకుండా పర్యవేక్షించాలి
- రాత్రి సమయాలలో గస్తీ నిర్వ హిస్తూ ఆర్థిక నేరాలను అరిక డుతూ, ఫింగర్ ప్రింట్ యంత్రంతో తనిఖీలు నిర్వహించాలి
- విధులలో నీతి, నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి
- ప్రజలలో పోలీసుల కీర్తి ప్రతిష్టలు పెరిగేలా విధుల నిర్వహణ చేపట్టాలి
- జైనథ్ పోలీస్ స్టేషన్ పరిశీలన • జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**జైనథ్, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి) :** జైనథ్ మండల పరిధిలో ఎ లాంటి అసాంఘిక కార్యక లా పాలు జరగకుండా పూర్తి అప్ర మత్తతతో విధుల నిర్వహణ చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. వార్షిక తనిఖీలలో భాగంగా బు ధవారం జైనథ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సందర్శించి పరి శీలించారు. మొదటగా పోలీ సుల గౌరవ వందనాన్ని స్వీక రించి, ఎస్సై పి గౌతమ్ సార థ్యంలో ఉన్న పోలీసు సిబ్బంది ద్వారా నిర్వహించిన కవాతు ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ప్రతి శనివారం పరేడ్ నిర్వహ ణ చేపట్టాలని, పరేడ్ వల్ల శా రీరక దృఢత్వం, మానసిక స్థై ర్యం లభిస్తాయి అని తెలిపా రు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పచ్చదనంపై ప్రశంసించారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న వాహనాలను పరి శీలించి వాటి కేసుల స్థితిగతు లపై పూర్తి వివరణ అడిగి తె లుసుకున్నారు. తదుపరి సి బ్బందితో మాట్లాడుతూ ప్రతి రోజు వాహన తనిఖీలు చేపడు తూ ప్రమాదాలను నివారించా లని, ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తూ, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పర్యవే క్షించాలన్నారు. డయల్ 100 ద్వారా పాయింట్ బుక్స్ తనిఖీ చేస్తూ సస్పెక్టులను రౌడీలను ఎ ప్పటికప్పుడు పరిశీలిస్తుండా లన్నారు. రాత్రి సమయాలలో ఫింగర్ ప్రింట్ పరికరంతో తని ఖీలు నిర్వహించాలని సూచిం చారు. గ్రామాలలో సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ప్రజలకు పోలీసు అక్క షీ టీం, సైబర్ క్రైమ్, డయల్ 100 యొక్క ప్రాముఖ్యతలపై వివరించాల న్నారు. పోలీస్ స్టేషన్ ను పరిశీ లించి రికార్డులను ఎప్పటిక ప్పుడు నవీకరిస్తూ ఉండాల న్నారు. పోలీసు విధులలో ప్రతి ఒక్కరికి నీతి,నిజాయితీ, క్రమ శిక్షణ, సమయపాలన తప్పని సరిగా ఉండాలన్నారు. ప్రజల లో పోలీసుల కీర్తి ప్రతిష్టలు పెం చే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలి అని తెలిపారు. అ సాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని సూ చించారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న రిసెప్షన్, సెక్షన్ ఇంచార్జ్, డయల్ హండ్రెడ్, బ్లూ కోర్ట్, 5 ఎస్, ఎస్ హెచ్ ఓ, ఇన్వెస్టి గే షన్ ఇలాంటి వర్టికల్స్ అమలు చేయాలన్నారు. మండలాలలో ఎలాంటి దొంగతనాలు జరగ కుండా పటిష్టమైన గస్తీ నిర్వ హించాలన్నారు. మాదక ద్ర వ్యాలకు పూర్తిగా జిల్లా నుండి రూపుమాపే దిశగా గంజాయి, గుడుంబా లాంటి వాటిని జిల్లా నుండి కనుమరుగు చేయాల న్నారు. హెడ్ కానిస్టేబుల్ లకు, ఏఎస్ఐలకు జిల్లా వ్యాప్తంగా నూతనంగా పరిశోధనల లో శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి కోర్టుల లో చార్జి షీట్ దాఖలు చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించే విధంగా కృ షి చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, బాధి తుల సమస్యల పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయించి పరిష్కరించాలన్నారు. ఈ కా ర్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి, జైనథ్ సిఐ జి శ్రావణ్ కుమార్, ఎస్సై పి గౌతమ్ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

# మీ డబ్బు - మీ హక్కు" కార్యక్రమం ద్వారా క్లెయిమ్ చేయని సొమ్మును తిరిగి పొందవచ్చు



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 24,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** "మీ డబ్బు – మీ హక్కు" కార్యక్రమం ద్వారా బ్యాంకులు, భీమా సంస్థలు, పోస్ట్ ఆఫీసులలో ఖాతాలు కలిగి క్లెయిమ్ చేయని సొమ్మును తిరిగి పొందేందుకు అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో బుధవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం చేతన్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం అపర్ణ రెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ప్రశాంత్, ఎ డి సి సి ఏజీఎం రవి కిషోర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ కిరణ్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి లతో కలిసి ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తులను సమర్థవంతంగా, త్వరగా పరిష్కరించేందుకు నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 10 సంవత్సరాలు దాటి ఖాతాలలో నిలువ ఉండి వినియోగించని నగదు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్‌లో జమ చేయడం జరుగుతుందని, ఇట్టి క్లెయిమ్ చేయని నగదుకు సంబంధించి ఎవరైనా సంబంధిత బ్యాంకులో కె.వై.సి. డాక్యుమెంట్, ఇతర సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించడం ద్వారా నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు. అన్ క్లెయిమ్ నగదు సంబంధిత వివరాలను బ్యాంకుకు వెళ్లి / రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఉద్గం (యుడిజిఎఎం) పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ విషయమై గ్రామాల్లో గ్రామసభ లను నిర్వహించి ప్రజలకు అవగాహనను కల్పించడం జరుగుతుందని, ఆర్థిక అక్షరాస్యత ద్వారా వయోజనులకు అవగాహన కల్పించి విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జరుగుతుందని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్లలో అవాంఛిత లింకుల ద్వారా సైబర్ మోసానికి గురయ్యే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఓ.టి.పి. ఎవరికీ చెప్పవద్దని, అత్యాశ, అమాయకత్వం ద్వారానే డబ్బులు నష్టపోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 475 ఖాతాలకు సంబంధించి 2 కోట్ల 88 లక్షల క్లెయిమ్ సొమ్మును సెటిల్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లాలోని కొన్ని అన్ క్లెయిమ్ ఖాతాల నుంచి సెటిల్ అయిన ఖాతాలకు సంబంధించిన చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

– గ్రేడ్ అనుగుణ్యత సాధించేందుకు సెలెక్టివ్ మైనింగ్ విధానాన్ని అమలు చేయాలి

– సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న



**మంచిర్యాల, 24,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** సింగరేణిలో బొగ్గు నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రేడ్ అనుగుణ్యత సాధించేందుకు సెలెక్టివ్ మైనింగ్ విధానాన్ని అమలు చేయాలని తద్వారా పోటీతో కూడిన మార్కెటింగ్ పరిస్థితుల్లో కస్టమర్లను నిలుపుకోవాల్సిన అవసరం ఉందని అధికారులకు సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న సూచించారు. సత్తుపల్లి ఏరియాలోని జలగం వెంగళరావు ఉపరితలగనిని బుధవారం విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, ఉత్పత్తితో పాటు నాణ్యత కూడా సమానంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సత్తుపల్లి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ , ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ ఆయనతో కలిసి పాల్గొన్నారు. గనిలో బొగ్గు తవ్వకాలు, ఉత్పత్తి పురోగతి, యంత్రాల పనితీరు, బొగ్గు రవాణా విధానం, భద్రతా నిబంధనల అమలు, కార్మికుల పని పరిస్థితులు, విజిలెన్స్ అంశాలపై అధికారులు సవివరంగా పరిశీలించారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 24,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ విద్యా సంస్థలలో అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తుందని , విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులు చేసిన అల్లికలు, కళాకృతులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఏకాగ్రతతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చరిత్రాత్మక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఘనమైన విజయం

– బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




**తలమడుగు, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి) :** చరిత్రత్మక గ్రామాలలో బిఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సా ధించిందని బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ స్పష్టం చేశారు. తల మడగు మండలంలోని బరం పూర్ గ్రామ పంచాయతీ గత 69 సంవత్సరాల నుంచి మొదటి సారి జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బలపరిచిన మెస్రం దేవ రావు, ఉప సర్పంచ్ మెరుగు రంజిత్ రెడ్డిలు ఘన విజయం సాధించారని, అదేవిధంగా గ్రామంలో 10 వార్డులకు ఎన్నిక జరగగా 10/10 కూడా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బారీ మెజారిటీతో విజయం సాధించగా బుదవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బరంపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన మెస్రం దేవురావుకి, ఉప సర్పంచ్ మెరుగు రంజిత్ రెడ్డి లతో పాటు వార్డు సభ్యులకు శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు గ్రామ పెద్దలు, యు వకులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




**గుడి హత్నూర్, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి) :** గుడిహత్నూర్ మండల మాజీ ఎంపీపీ జ్ఞాను కేంద్రే తండ్రి స్వర్గస్తులైన విషయం తెలుసుకు న్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ బుధవారం వారి స్వగ్రామం మన్నూర్ నివాసంలో వారికు టుంబ సభ్యులను పరామర్శిం చారు. వీరి వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఆర్మీ సుబేదార్ కుటుంబాన్ని...: తలమడుగు మండలంలోని కుచులపూర్ గ్రామానికి చెంది న ఆర్మీ సుబేదార్ దారట్ల ఉ త్తం రావ్ స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ బుదవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వా రి చిత్రపటానికి పూలమాల వే సి ఘణంగా నివాళు లర్పించారు. వీరి వెంట మండల నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

# మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**గుడి హత్నూర్, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి) :** గుడిహత్నూర్ మండల మాజీ ఎంపీపీ జ్ఞాను కేంద్రే తండ్రి స్వ ర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బుధవారం వారి స్వగ్రా మం మన్నూర్ నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఆర్మీ సుబేదార్ కుటుంబాన్ని...: తలమడుగు మండలంలోని కుచులపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ సుబేదార్ దారట్ల ఉత్తంరావ్ స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ బుదవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వా రి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళుల ర్పించా రు. వీరి వెంట మండల నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

# చెట్టును ఢీకొన్న ద్విచక్ర వాహనం- ఒకరు మృతి



**జన్నారం, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** చెట్టును ఢీకొని ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్.ఐ గొల్లపెల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాదం పెల్లి గ్రామానికి చెందిన దుమల్ల రాజు(26)అనే యువకుడు మంగళవారం సాయంత్రం ధర్మారం గ్రామనికి చెందిన తన బావ నెరెళ్ళ హరీష్ ను పల్సర్ ద్విచక్ర వాహనంపై ధర్మారంలో విడిచిపెట్టి, తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో తన ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడపడం వలన బావ హరీష్ ఇంటికి సమీపంలో ఉన్న చెట్టును ఢీకొని రోడ్డు మీద పడడంతో తల వెనుక భాగంలో గట్టిగా తగలడంతో తీవ్ర రక్తస్రావమైంది. అక్కడే ఉన్న దుమల్ల పోషన్న, నేరెళ్ల హరీష్ మరియు పూర్ణపు జీవన్ లు 108 అంబులెన్సులో లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడి వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి అన్న దుమల్ల గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ గొల్లపెల్లి అనూష తెలిపారు.

# అనారోగ్యంతో, మనస్తాపంతో వృద్ధురాలు ఉరివేసుకొని ఆత్మహత్య




**జన్నారం,డిసెంబరు24(ప్రజాజ్యోతి) :** అనారోగ్యంతో బాధపడుతూ రెండు నెలల క్రితమే భర్త చనిపోయాడని మనస్థాపనతో వృద్ధురాలు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది.ఎస్.ఐ గొల్లపెల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన చందరాజుల వెంకట రాజవ్వ(62)అనే వృద్ధురాలు గత కొంత కాలంగా అర్షమొలలు, కడుపులో మంటతో బాధపడుతుండేది.కొడుకులు ఆస్పత్రిలో చూపించి మందులు వాడిన వ్యాధులు నయం కావడంలేదని ఎప్పుడూ బాధపడుతుండేది.అంతేకాకుండా రెండు నెలల క్రితం భర్త చనిపోయాడు. అనారోగ్యంతో బాధపడుతూ భర్త చనిపోయాడని మనస్తాపంతో మంగళవారం ఉదయం ఇంట్లో దూలంకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.పక్కనే ఉన్న బంధువులు కొడుకు ఇంద్రయ్య కు సమాచారం అందించడంతో అక్కడికి వెళ్లి చూడగా ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న తన అమ్మ ను కిందికి దించాడు.మృతదేహాన్ని లక్షెట్టిపేట మార్చురీ గదిలో పెట్టారు. తమ అమ్మ అనారోగ్యంతో బాధపడుతుండడమే కాకుండా, రెండు నెలల క్రితమే భర్త చనిపోయాడని మనస్థాపంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని, తమ అమ్మ మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని మృతురాలి కుమారుడు చందరాజుల ఇందయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనూష తెలిపారు

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. ఎస్సై అనూష



**జన్నారం, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** మద్యం సేవించి వాహనాలు నడిపితే అట్టి వారిపై మోటార్ వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జన్నారం ఎస్సై గొల్ల పల్లి అనూష అన్నారు. బుధవారం రోజున మండలంలోని ఇంధనపల్లి గ్రామంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రతా దృష్ట్యా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ,పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే లైసెన్స్ సస్పెన్షన్, జరిమానా మరియు న్యాయస్థానంలో హాజరుపరుస్తామని, అవసరమైతే జైలు శిక్ష కూడా విధించబడునని అన్నారు.ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పురోగతికి పునాది వేసిన నేత ు మల్లికార్జున్ సేవలు చిరస్మరణీయం

- డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్
- తెలంగాణ ఉద్యమ పునాది దశలోనే ప్రజా పోరాటానికి నిలువెత్తు నిదర్శనం

మహబూబ్‌నగర్ డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాకు తన రాజకీయ ప్రయాణంలో అపూర్వమైన సేవలు అందించిన మాజీ కేంద్రమంత్రి మల్లికార్జున్ సేవలు మరువలేనివని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఏర్పాటు చేసిన మల్లికార్జున్ విగ్రహం వద్ద, అలాగే పార్టీ కార్యాలయంలోని



చిత్రపటానికి పూలమాలలు అర్పించి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ ు మెడికల్ విద్యనభ్యసిస్తున్న కాలంలోనే మల్లికార్జున్ తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచారని గుర్తుచేశారు. ఎంపీగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కేంద్రం నుండి అనేక పథకాలు, నిధులు తీసుకువచ్చేలా కృషి చేశారని తెలిపారు. కలెక్టర్ బంగ్లా సమీపంలోని ఫ్లైవోవర్ బ్రిడ్జ్, వీరన్నపేట టౌన్ రైల్వే స్టేషన్, దూరదర్శన్ రిలే కేంద్రం, రామన్పాడు తాగునీటి పథకం ు ఇవన్నీ ఆయన హయాంలోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. మల్లికార్జున్ ఆశయ సాధన దిశగా ముందుకు సాగాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. మల్లికార్జున్ సతీమణి భాగ్యలక్ష్మి, కుమారుడు మను కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద మల్లికార్జున్ విగ్రహం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, జహీర్ అఖ్తర్, సీజే బెనహర్, గోపాల్ యాదవ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, షబ్బీర్, లింగం నాయక్, అవేజ్, అజ్మత్ అలీ, ఆంజనేయులు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యేసయ్య పుట్టినరోజు క్రిస్మస్ వేడుకల్లో మంత్రి జూపల్లి కృషా రావు

కొల్లాపూర్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి కొల్లాపూర్ క్రిస్టియన్ భవన నిర్మాణం కొరకు సాంస్కృతిక శాఖ నుండి 25 లక్షల రూపాయలను మంజూరు చేస్తానని కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృషా, రావు క్రిస్టియన్లకు హామీ ఇచ్చారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా కొల్లాపూర్ లోని మహబూబ్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం నిర్వహించిన క్రిస్టియన్ ప్రేమ విందు కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృషా, రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిధ గ్రామాల యేసయ్య వారసులు యేసయ్య పుట్టినరోజు క్రిస్మస్ పండుగ సందర్భంగా కేకును కట్ చేయడానికి అగ్గిపెట్టె



కొరకు వెతుకులాడుతుండగా అగ్గిపెట్టె దొరకనందుకు మంత్రి సంతోషం వ్యక్తం చేశారు ఎందుకంటే అగ్గి పెట్టె ఉంటే బీడీలు సిగరెట్లు తాగి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడమే కాకుండా పర్యావరణాన్ని కలుషితం చేస్తారని అగ్గిపెట్టె దొరకక పోవడం తన సంతోషంగా ఉన్నదని మంత్రి జూపల్లి కృషా, రావు అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కొల్లాపూర్ ఆర్డిఓ బన్సీలాల్ కు తహసిల్దార్ కు అలాగే పిజి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మార్క్ పోలోనియస్సుకు తదితర పాస్టర్లకు క్రిస్టియన్ పెద్దలకు మంత్రి జూపల్లి కృషా, రావు కేకును తినిపించే వారికి క్రిస్మస్ శుభాకాంక్షలను ముందుగా తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొల్లాపూర్ లో క్రిస్టియన్ భవన నిర్మాణం కొరకు సాంస్కృతిక శాఖ మంత్రిగా తన శాఖ నిధుల నుండి 25 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నానని క్రిస్టియన్లకు తెలియజేశారు. ఆ ఏసుప్రభు అందరి జీవితాలను శాంతి సంతోషాలను కలుగజేయాలని సమావేశంలో పాల్గొన్న క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు మంత్రి జూపల్లి కృషా, రావు ముందస్తు గా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

అడ్డాకుల. డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను మంగళవారం అడ్డాకుల సర్పంచ్ దశరథ్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ మధుసూదన్ మండల కేంద్రంలోని గొర్రెలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి,



దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, మదనాపురం మార్కెట్ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి, అడ్డాకుల యాదవ సంఘం అధ్యక్షులు రమేష్ యాదవ్, వెటర్నరీ సిబ్బంది, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): బ్యాంకింగ్ లావాదేవీలను సమర్థవంతంగా నిర్వహించుకోవడానికి,తాము కృషి చేస్తున్న రంగాల్లో ప్రగతి సాధించేందుకు ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. ఫైనాన్షియల్ రంగంలో క్లైమ్ చేయని ఆస్తులను సమర్థవంతంగా మరియు త్వరగా పరిష్కరించడానికి ఉద్దేశించిన మీ డబ్బు మీ హక్కు కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం గద్వాల ఐడిఓసి మీటింగ్ హాల్లో నిర్వహించిన సమావేశానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదేళ్లు,ఇంతకంటే ఎక్కువ సంవత్సరాలుగా వివిధ బ్యాంకుల్లో,ఇన్సూరెన్స్,తదితర కంపెనీల్లో ఖాతాదారులకు సంబంధించిన క్లైమ్ చేయబడకుండా ఉండిపోయిన డిపాజిట్లను తిరిగి పొందేందుకు, ఆయా ఖాతాలను మళ్లీ పునరుద్ధరించుకోవడానికి ఈ కార్యక్రమం సువర, అవకాశంగా కలెక్టర్ పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు లక్షకు పైగా ఖాతాలకు చెందిన రూ.16.39 కోట్ల క్లైమ్ చేయని డిపాజిట్లు ఉన్నాయని,వీటిని తిరిగి చెల్లించేందుకు ఆర్.బి.ఐ అధికారులు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో సాధారణ ప్రజలతోపాటు,వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఖాతాలు కూడా ఉండడంతో ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మొదట బ్యాంకుల్లో అత్యధిక డిపాజిట్లు కలిగిన 1000 మంది ఖాతాదారులను గుర్తించి వారు తమ డబ్బులను క్లైమ్ చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. తర్వాత మిగతా ఖాతాదారులకు అవగాహన కలిగించి తమ డిపాజిట్లను తిరిగి పొందేలా బ్యాంకింగ్ అధికారులు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. వినియోగంలో లేని



ఖాతాల పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ఉద్గం పోర్టల్ సహకరిస్తుందన్నారు. ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతుండడంతో బ్యాంకు ఖాతాలు కలిగిన ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ప్రజల ఫోన్లకు సైబర్ నేరాలకు పాల్పడే వాళ్ళు తాము బ్యాంకుల నుంచి మాట్లాడుతున్నామని వివిధ లింకులు పంపించి,ఖాతాలకు సంబంధించిన వివరాలు అడుగుతూ ఓటీపీలు చెప్పాలని మోసం చేస్తుంటారనీ,ఈ విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ బ్యాంకు అధికారులు కూడా ఇలా అడగరని ప్రతి ఖాతాదారుడు తెలుసుకుంటే సైబర్ నేరాల ఉచ్చులో చిక్కుకోకుండా జాగ్రత్త పడవచ్చు అన్నారు. ఖాతాదారులు నిర్దేశిత సమయంలోగా ఈ కేవైసీ అప్డేట్ చేసుకోవాలని,బ్యాంకులకు సంబంధించిన యాప్ల ద్వారానే నగదు బదిలీలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనవసరంగా ఎక్కువ బ్యాంకుల్లో ఖాతాలు ఉంచుకోవడం సరికాదని,అవసరంలేని ఖాతాలను క్లోజ్ చేసుకోవడం మంచిదన్నారు. ఈ సందర్భంగా ఇటీవల క్లైమ్ చేసుకున్న పలువురు ఖాతాదారులకు ప్రొసీడింగ్ కాపీలను కలెక్టర్ అందజేశారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం పై ముద్రించిన కరదీపికలను కలెక్టర్ బ్యాంకింగ్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ జనరల్ మేనేజర్ సుప్రభాత్,యుబిఐ జోనల్ హెడ్ అరవింద్ కుమార్,డీజీఎం సత్యనారాయణ,నాబార్డ్ డిడిఎం మనోహర్ రెడ్డి,ఎల్డిఎం శ్రీనివాసరావు,వివిధ బ్యాంకుల మేనేజర్లు,భీమా రంగ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## 22వ ఏటా మక్తల్ నుండి శబరిమలైకు అయ్యప్ప స్వాములు పాదయాత్ర

-ఒక్కరితో మొదలై 21 మంది అయ్యప్ప స్వాములతో శబరిమలకు పాదయాత్ర

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అశోక్ గౌడ్, అనిల్ గౌడ్ గురుస్వాముల ఆధ్వర్యంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి 41 రోజుల దీక్ష మాల ధరించిన 21 మంది అయ్యప్ప స్వాములు నేడు మక్తల్ నుండి శబరిమలైకు పాదయాత్ర ప్రారంభించారు. గత 21 సంవత్సరాలుగా కన్నె స్వామి నుండి మక్తల్ నుండి శబరిమలైకు పాదయాత్ర ప్రారంభించి పాదయాత్ర రాజు గురుస్వామి గా పేరు పొందిన రాజు గురుస్వామి ఆధ్వర్యంలో నేడు 21 మంది అయ్యప్ప స్వాములుతో కలిసి శబరిమలైకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా





అయ్యప్ప స్వామి ఆలయంలో అశోక్ గౌడ్,అనిల్ గౌడ్ గురుస్వాముల సమక్షంలో ఇరుముడులు కట్టుకొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకుని ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అను అయ్యప్ప నామస్మరణ చేస్తూ శబరిమలకు బయలుదేరారు. ఈ సందర్భంగా పాదయాత్ర రాజు గురు స్వామి మాట్లాడుతూ ఈరోజు మక్తల్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర రాయచూర్ మీదుగా మంత్రాలయం పత్తికొండ, గుత్తి,అనంతపురం, పెనుగొండ,చిక్కబల్లాపూర్, దేవనల్లి,ఓసూరు, పాల్కోడు,ధర్మపురి, సేలం,కరూర్,దిండిగల్, తేనే,కంభం,కుంబ్లీ, పులి మేడ మీదుగా శబరిమలకు చేరుకొని 2026 జనవరి 13 నాడు జ్యోతి దర్శనం చేసుకొని మక్తల్ కు తిరుగు ప్రయాణం అవుతామని తెలిపారు. ప్రతి 2024 సంవత్సరంలో అయ్యప్ప స్వామి మాలధారణ చేసుకొని కన్నె స్వామిగా ఆ శబరిమల అయ్యప్పను దర్శనం చేసుకోవడం జరిగిందని ఈ సంవత్సరం తనతోపాటు 20 మంది అయ్యప్ప మాల ధారణ చేసిన స్వాములతో కలిసి హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకునేందుకు పాదయాత్రగా వెళుతున్నందుకు నా జన్మ ధన్యమైందని రాజు గురుస్వామి తెలిపారు. ఇట్టి శబరిమల పాదయాత్ర ప్రారంభంలో అయ్యప్ప మాల ధారణ చేసిన స్వాములు,భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి): జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు ఈ ఏడాది ప్రభుత్వం నుంచి 3500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం నిర్దేశించబడిందని తెలిపారు. అయితే సంబంధిత శాఖల అధికారులు సరైన దృష్టి సారించకపోవడం వల్ల లక్ష్య సాధనలో వెనుకబాటుగా ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.
జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి 5 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ భూమి కలిగి, బోరు సదుపాయం ఉండి ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి ఉన్న రైతులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.
గుర్తించిన రైతుల జాబితాను ఉద్యాన శాఖకు అందజేయాలని, ఈ ప్రక్రియను రాబోయే వారం రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వరి పంటతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని, తద్వారా రైతులు ఈ పంట సాగుకు ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ప్రియునిక్ సంస్థ ఆధ్వర్యంలో



జిల్లాలో ఏర్పాటు చేయనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు శంకుస్థాపన అనంతరం ఎందుకు ముందుకు సాగడం లేదని కంపెనీ అధికారులను కలెక్టర్ నిలదీశారు. ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తికాకపోతే రైతులకు ఆయిల్ పామ్ సాగుపై నమ్మకం ఎలా కల్పించగలమని ప్రశ్నించారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కంపెనీ యాజమాన్యానికి తెలియజేయాలని సూచించారు. ఇదే సమయంలో రబీ సీజన్‌లో రైతులు దొడ్డు రకం ధాన్యం సాగు చేయకుండా, బోనస్ సదుపాయం ఉన్న సన్న రకం వరి ధాన్యాన్ని సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడీ దామోదర్, విద్యాశాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఎంఏవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పదేళ్లుగా క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు తిరిగి పొందేందుకు ఆర్బిఐ అవకాశం

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి): పదేళ్లుగా క్లెయిమ్ చేయకుండా ఉండి పోయిన బ్యాంకు డిపాజిట్ల డబ్బులు తిరిగి పొందేందుకు ఆర్బిఐ ఖాతాదారులకు అవకాశం కల్పించిందని చెప్పారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంబంధిత బ్యాంకులను సంప్రదించి కేవైసీ చేయించుకోవడం ద్వారా వడ్డీతో సహా అట్టి క్లైమ్ చేయని డబ్బులను పొందవచ్చు అని చెప్పారు. వనపర్తి జిల్లాలో 1.21 లక్షల క్లైమ్ ఆర్.బి.ఐ కల్పించిన అవకాశం మేరకు జనవరి వరకు తమ తమ బ్యాంకుల్లో సంప్రదించి క్లైమ్ చేసుకోవచ్చు అని చెప్పారు. బ్యాంకర్లు కూడా ఈ విషయంపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి క్లైమ్ చేయని ఖాతాలోని ఆక్టివేట్ చేసుకునే విధంగా తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ బ్యాంకర్లు కలెక్టర్






పొందేందుకు ఆర్బిఐ కల్పించిన అవకాశాన్ని ప్రజలందరికి తెలియజేసి సద్వినియోగ పరుచుకునేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో మీ డబ్బు మీ హక్కు శిబిరాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఈ కార్యక్రమానికి ఆర్బిఐ ఏజీఎం లక్ష్మి శ్రావ్యతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదేళ్లుగా క్లెయిమ్ చేయకుండా ఉండి పోయిన బ్యాంకు డిపాజిట్లు, బీమా, మ్యూచువల్ ఫండ్, స్టాక్ మార్కెట్ షేర్ తదితర డబ్బులు తిరిగి చేయని ఖాతాలు ఉండగా వాటి విలువ 19 కోట్ల రూపాయలు ఉందని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖలకు సంబంధించి 290 క్లైమ్ చేయని ఖాతాలు ఉండగా వాటి విలువ సుమారు రూ.మూడు కోట్ల వరకు ఉందని చెప్పారు. కాబట్టి సంబంధిత శాఖల అధికారులు ఈరోజు లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ లో తమ విభాగాలకు సంబంధించి ఏ బ్యాంకులో ఖాతాలు క్లైమ్ చేయకుండా ఉన్నాయో చూసుకొని వాటిని ఆక్టివేట్ చేసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా ఎవరైనా తాము క్లైమ్ చేయని ఖాతాలు కలిగి ఉన్నట్లయితే సమక్షంలో క్లైమ్ చేయని ఖాతాల సరైన హక్కుదారులకు పత్రాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ స్టాల్స్ ను సందర్శించి బ్యాంకర్లకు క్లెయిమ్ చేయని ఖాతాల విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచనలు చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఆశీష్ రంజన్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ కృష, మూర్తి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సి శ్రీనివాస్, డిసిసిబి చీఫ్ మేనేజర్ భూపాల్ రెడ్డి, వనపర్తి లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నిబద్ధతకు దక్కిన గౌరవం ు రెండోసారి ఖైరతాబాద్ అబ్జర్వర్‌గా వినోద్ కుమార్

మహబూబ్‌నగర్ డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్‌కు మరోసారి గౌరవం లభించింది. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వర్‌గా రెండోసారి ఆయనను బుధవారం పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు.
వినోద్ కుమార్ చాలా ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తూ, వివిధ బాధ్యతల్లో చురుకైన పాత్ర పోషించిన



నాయకుడిగా గుర్తింపు పొందారు. పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేసే దిశగా ఆయన చేసిన కృషిని ప్రత్యక్షంగా చూసినందువల్లే ఈ నియామకం మరల లభించిందని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ “పార్టీపై నాకున్న నమ్మకం ు ప్రజలపై నాకున్న బాధ్యత. అదే నన్ను ఇక్కడికి తీసుకువచ్చింది” అని అన్నారు. అలాగే “రెండోసారి ఖైరతాబాద్ అబ్జర్వర్‌గా బాధ్యత ఇవ్వడం నా పట్ల పార్టీ ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. ఈ విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా మరింత కృషి చేస్తాను” అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లక్ష్యసాధనలో భాగంగా పేదలు, బడుగు-బలహీన వర్గాల సంక్షేమమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. “కాంగ్రెస్ అంటే సేవ ు సేవ అంటే సమాజ అభివృద్ధి. అదే మా పథం” అని స్పష్టం చేశారు.
పార్టీ శ్రేణులు వినోద్ కుమార్ నియామకాన్ని హర్షిస్తూ ఆయన నాయకత్వం ఖైరతాబాద్ పరిధిలో పార్టీకి మరింత బలాన్నిస్తుందని అభిప్రాయపడ్డారు.

## మల్దకల్ మండలంలో గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు

మల్దకల్ డిసెంబర్ 24(ప్రజా జ్యోతి డివిజన్): జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంలో గొర్రెలు,మేకలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని డిసెంబర్ 22 నుంచి 31వరకు నిర్వహిస్తున్నట్లు పశువైద్య శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశువైద్య సిబ్బందిని నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో నట్టల నివారణ మందులు త్రాగిస్తున్నారు. బుధవారం మల్దకల్ మండలంలోని అమరవాయి,పెద్దొడ్డి గ్రామాలలో నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. అమరవాయి గ్రామంలో సర్పంచ్ టీ.కృషా, రెడ్డి,మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి సమక్షంలో గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డా.ఉష మాట్లాడుతూ,నట్టల నివారణ మందుల వలన అంతర, బాహ్య పరాన్నజీవులు నశించి శరీర బరువు పెరుగుతుందని తెలిపారు. రోగనిరోధక శక్తి పెరిగి రక్తహీనత తగ్గడంతో పాటు మరణాల శాతం నియంత్రణలోకి వస్తుందని చెప్పారు. మాంసం ఉత్పత్తి పెరిగి రైతులకు ఆర్థిక లాభం



చేకూరుతుందని వివరించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 3000 గొర్రెలు,550 మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని గొర్రెలు,మేకల పెంపకదారులందరూ ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమరవాయి సర్పంచ్ టీ.కృషా, రెడ్డి,మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి,పశు వైద్యాధికారి డా.ఉషతో పాటు సిబ్బంది రాజేంద్ర,యుగేందర్ రెడ్డి,రామాంజనేయులు, మధు,గోపాలమిత్ర ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఆక్సిడెంట్ బాధితులకు గోల్డెన్ అవర్ ఎంతో కీలకం

- ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోడ్డు ప్రమాద బాధితురాలిని కాపాడిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు
- అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు మేము సిద్ధం
- మీడియా సమావేశంలో వెల్లడించిన మెడికవర్ ఆసుపత్రి వైద్యులు



**వరంగల్ సిటీ, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి) :** వరంగల్‌లోని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు అత్యంత క్లిష్టమైన మరియు ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక రోడ్డు ప్రమాద బాధితురాలిని తమ అసాధారణ వైద్య నైపుణ్యంతో కాపాడి పునర్జన్మ ప్రసాదించారు. బుధవారం ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ గత ఏప్రిల్ మాసంలో నర్సంపేటకు చెందిన మహిళా ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన గాయాలతో, అపస్మారక స్థితిలో ఆసుపత్రికి రాగా ఆమె కుడి కాలికి 'ఫ్లోటింగ్ నీ ఇంజరీ', ఎడమ చేతికి తీవ్రమైన ఫ్రాక్చర్, పక్కటెముకలు విరిగి ఊపిరితిత్తుల్లో రక్తం చేరడం వంటి అత్యంత సంక్లిష్ట సమస్యలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. విపరీతమైన రక్తస్రావం కారణంగా రోగి 'హైపోవోలెమిక్ షాక్'కు గురై, రక్తం గడ్డకట్టే సామర్థ్యం కోల్పోవడం, శ్వాసకోశ వైఫల్యం మరియు బహుళ అవయవాల పనితీరు దెబ్బతినడం వంటి ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో మెడికవర్ హాస్పిటల్స్ నిపుణుల బృందం ఏకీకృత 'గోల్డెన్ అవర్' ప్రోటోకాల్స్‌ను అమలు చేసి బాధితుడి ప్రాణాలను కాపాడడంలో విజయం సాధించింది. ఈ చికిత్స ప్రక్రియపై కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రత్న కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ "రోగి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్న సమయంలో మేము 'డ్యామేజ్ కంట్రోల్ ఆర్థోపెడిక్స్' పద్ధతిని ఎంచుకున్నాము. మినిమల్లీ ఇన్వేసివ్ ఫిక్సేషన్ ద్వారా రక్తస్రావాన్ని అరికట్టి, విరిగిన ఎముకలను స్థిరీకరించడం ద్వారా రోగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం నుండి తప్పించగలిగాము" అని వివరించారు. ఈ చికిత్సలో భాగంగా రోగికి ఏకంగా 15 యూనిట్ల రక్త మార్పిడి చేయాల్సి వచ్చింది. ఐసీయూలో 22 రోజుల పాటు నిరంతర పర్యవేక్షణ అవసరమైన ఈ కేసులో, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శ్రావణ్ కుమార్ జోగు, క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ లక్ష్మీ దీపక్, మరియు ఎమర్జెన్సీ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ సాధకృష్ణల బృందం సమన్వయంతో పనిచేసింది. "మల్టీ-ఆర్గన్ ఫెయిల్యూర్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా అత్యాధునిక లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్ మరియు నిరంతర వైద్య పర్యవేక్షణ వల్లే బాధితుడిని కోలుకునేలా చేయగలిగాము" అని తెలిపారు. వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ కేవలం వైద్య చికిత్స అందించడమే కాకుండా, అత్యాధునిక ట్రామా కేర్ మౌలిక సదుపాయాలు మరియు వివిధ విభాగాల వైద్యుల సమన్వయంతో సాధ్యం కాని దానిని సాధ్యం చేసి చూపింది. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు తాము నిరంతరం సిద్ధంగా ఉన్నామని, ఈ ఘనత తమ వైద్య బృందం యొక్క అంకితభావానికి మరియు ఆసుపత్రిలోని అంతర్జాతీయ స్థాయి వైద్య సదుపాయాలకు నిదర్శనమని మెడికవర్ యాజమాన్యం ఈ సందర్భంగా తెలిపింది.

# బిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కడియంకు స్వాగతం




- ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్వాగతం అంటూ బిఆర్ఎస్ కార్యకర్తల ఆందోళన,
- జాతీయ దారిలో నినాదాలు ఎంపీడీవో
- కార్యాలయం ముందు ధర్నా,అడ్డుకున్న పోలీసులు

**రఘునాథపల్లి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి స్వాగతం అంటూ తెలంగాణ రాష్ట్ర సమితి కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఆందోళన నిర్వహించారు. బుధవారం రఘునాథపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యేకు స్వాగతం అంటూ ప్లే కార్డు తో నినాదాలు చేశారు. స్థానిక పోలీసులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేశారు. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ ఏసీపి భీమ్ శర్మ నేపథ్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలను ఇక్కడి నుండి పంపించారు. కడియం శ్రీహరి స్వాగతం సుస్వాగతం అంటూ బిఆర్ఎస్ ఆందోళన నిర్వహించడం జరిగింది.. స్థానిక ఎస్సై నరేష్ యాదవ్ పోలీస్ సిబ్బంది.. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్చార్జి మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్ నాయకత్వంలో మండల కన్వీనర్ మున్సిపట్ల విజయ్, జిల్లా నాయకులు గూడ కిరణ్ కుమార్.కుర్ర రాజేందర్ నాయక్, వెల్లి ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజు, ముప్పిడి సాంబ, రాజు గౌడ్.నూతన ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జాతీయ రహదారిలో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నాయి.



## ఏటూరు నాగారం గ్రామ నూతన సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన కాకులమర్రి శ్రీలత



**ఏటూర్ నాగారం డిసెంబర్ 24 ప్రజాజ్యోతి :** ఏటూర్ నాగారం మండల పరిధిలోని గ్రామ సర్పంచ్‌గా కాకుల మర్రి శ్రీలత బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వేద పండితుల ఆశీర్వచనాల నడుమ ఆమె తన పదవిని అలంకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ, తన గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు, నాయకులక కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఏటూరు నాగారం గ్రామాన్ని మండలంలోనే అగ్రగామిగా నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె ప్రకటించారు. ముఖ్య ప్రణాళికలు గ్రామంలో పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యానికి ప్రథమ ప్రాధాన్యత. ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు అందేలా చర్యలు. మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ మరియు వీధి దీపాల ఏర్పాటు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శక పాలన.అనంతరం గ్రామంలోని పలువురు ప్రముఖులు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఆమెను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్లు మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మండలానికి మూడు కోట్ల నిధులు మంజూరు

- పిడబ్లుడి రోడ్ నుండి గోదావరి వరకు రోడ్డు నిర్మాణం
- మండల కేంద్ర ప్రజల చిరకాల కోరిక
- మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజలు



**పలిమెల డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలానికి మూడు కోట్ల 24 లక్షల నిధులను రోడ్డు నిర్మాణానికి మంజూరు చేసిన ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కు బుధవారం రోజున మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంథని నియోజక వర్గం లో 14 బీటీ రోడ్లను 12 సి.ఆర్.ఆర్ మరియు 2 డి.ఎం.ఎఫ్.టి గ్రాంట్ కి సంబంధించిన అభివృద్ధి పనులకు గాను 43 కోట్ల 93 లక్షల రూపాయల నిధులను సి.ఆర్.ఆర్ గ్రాంట్ నుండి మంజూరు చేయగా అందులో బాగంగా పలిమేల మండల కేంద్రంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి గోదావరి వరకు బీటీ రోడ్డు సుమారు మూడు కిలోమీటర్ల కు పైబడి ఉన్న రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల 24 లక్షల నిధులను ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవ తీసుకొని మంజూరు చేయడంతో మండల కేంద్ర ప్రజల చిరకాల కోరిక అయినటువంటి గోదావరి రోడ్డు నిర్మాణం ప్రారంభానికి ముహూర్తం ఖరారు కావడం తో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు సంతోషంతో మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కన్నెపల్లిలో సారలమ్మ దర్శనం చేసుకున్న మంత్రి సీతక్క



**ఏటూర్ నాగారం డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** కన్నెపల్లిలో సారలమ్మ ను బుధవారం మంత్రి సీతక్క దర్శనం చేసుకోవడం జరిగింది. అనంతరం కన్నెపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో వృద్ధులకు,గ్రామస్తులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని దుప్పట్లు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ దట్టమైన అడవి ప్రాంతమైన కన్నెపల్లి గ్రామంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దుప్పట్లు, స్వేటర్లు పంపినీ చేయడం జరుగుతుందని గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తామని గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి సీతక్క అన్నారు. మంత్రి సీతక్క వెంట ములుగు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ , ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి .స్థానిక ఎమ్మార్వో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజనుల సాంప్రదాయ పద్ధతిలో అంగరంగ వైభవంగా నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజుల ప్రతిష్ఠాపన



**ఏటూర్ నాగారం డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులు చేపట్టగా భక్తులకు దర్శన సౌకర్యార్థం ఒకే వరుసలో నూతనంగా ఆదివాసీ సాంప్రాయాల ప్రకారం పూజారుల సంస్కృతి పద్ధతిలో నిర్మించిన నూతన గద్దెల మీద బుధవారం ఉదయం ఆదివాసీ డోలు చప్పుళ్ళతో,సంప్రదాయ నృత్యాలతో అంగరంగ వైభవంగా పగిడిద్దరాజు, గోవిందరాజుల ప్రతిష్ఠాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు వారి వెంట ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ,ములుగు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్, ములుగు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, అధికారులు, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం సర్పంచ్ పిరిల భారతీ & వెంకన్న, పూజారులు తదితరులు పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారంలో నూతన గద్దెల నిర్మాణాలు పూజారుల అనుమతితోనే సంప్రదాయాలు ఆచారాల ప్రకారమే నిర్మించామని ఈ రోజు నూతన గద్దెల మీద గోవిందరాజు,పగిడిద్దరాజుల ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని స్పష్టం చేశారు.

## రఘునాథపల్లి మండల కేంద్రంలో గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ



**రఘునాథపల్లి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండల కేంద్రంలో గొర్రెలకు నట్టల నివారణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి రఘునాథ్ పెల్లి సర్పంచి బొల్లం ఉమా రాణి రాజీవ్ ఆధ్వర్యంలో జరిగింది. దాదాపు ఈరోజు 800 గొర్రెలకు నటల మందు తాగించడం జరిగింది. అదేవిధంగా రఘునాథపల్లి మండల కేంద్రంలో పర్మెంటు డాక్టర్ లేక గొర్రెల కాపర్లు రైతులు బర్రెలకు వైద్యం చేయాలంటే డాక్టర్ అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న వెంటనే రఘునాథపల్లి హాస్పిటల్‌లో పర్మినెంట్ డాక్టర్‌ను కేటాయించాలని సర్పంచి ఉమా రాణి రాజీవ్ ప్రభుత్వాన్ని కోరారు హాస్పిటల్‌లో మందులు సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్నారు వెంటనే పశువులకు గొర్రెలకు వైద్యానికి సరిపోయే అన్ని తీరమందులు సప్లైచేయాలని సర్పంచ్ బొల్లం ఉమారాణి కోరారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార సంఘం డైరెక్టర్ కావటి యాదగిరి, రఘునాథపల్లి ఉపసర్పంచ్ దావర యాకన్న కోమల్ల డాక్టర్ రఘునాథపల్లి ఇన్చార్జి ఆసిఫా శ్రీనివాస్, ఎల్ ఎస్ సుధాకర్ సరళ, గొర్రెల మేకల పెంపకార సంఘం మండల అధ్యక్షుడు గుండా వెంకటయ్య, మాల యాకయ్య, మాయ రాములు, బాల బోయిన శ్రీనివాస్,పేర్ని ఐలయ్య, కూరాకుల రాములు, దావర ఐలయ్య, గిరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ

- రాష్ట్ర మంత్రి సీతక్క



**ఏటూర్ నాగారం డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటిడిఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన అల్లంవారి ఘనపూర్ సర్పంచ్ పలక చిన్నన్న కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ , ఐటిడిఏ పీఓ అమిత్ మిశ్రా, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సోమన్న



**హసన్‌పర్తి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** పోలీస్ శాఖలో సమాచార సాంకేతిక విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు రాష్ట్రస్థాయి బహుమతి మేళా-రెండు వేల ఇరవై ఐదు సందర్భంగా డీజీపీ కార్యాలయంలో ప్రశంసలు దక్కాయి. వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌కు చెందిన సాంకేతిక విభాగం కానిస్టేబుల్ సోమన్న రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు డీజీపీ కార్యాలయంలో ప్రశంసాపత్రం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీ వివి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆయనకు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి పోలీసు ఇన్‌స్పెక్టర్ చేరాలు సోమన్నను శాలువాతో సన్మానించి అభినందించారు. బహుమతులు అందుకోవడం ద్వారా బాధ్యతలు మరింత పెరుగుతాయని, ప్రజాసేవలో ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని సూచించారు.

## పరామర్శ



**చిట్యాల(ప్రజాజ్యోతి) డిసెంబర్ 24 :** మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గోల్కొండ కుమారస్వామి ఇటీవలే అనారోగ్యంతో మరణించాడు. మృతుని కుటుంబ సభ్యులను బుధవారం డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి వెంట మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ మండల నాయకులు గోపగాని స్వామి గజనాల రవీందర్ మార్త అశోక్ గోల్కొండ నరేష్ విజేందర్ రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ ఉప సర్పంచ్లకు సన్మానం

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు



**రాయపర్తి డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** స్థానిక సంస్థల ఎనికలలో గెలిచిన సర్పంచులకు ,ఉప సర్పంచ్లకు మరియు మండల అధ్యక్షులకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వారి నివాసంలో బుధవారం సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఉప సర్పంచులు చిర్ర నాగరాజు గిరి కత్తుల క్రాంతి ఈర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయల నిధులతో చర్చిల అభివృద్ధి

- ఘనంగా క్రిస్మస్ వేడుకలు - మంత్రి దనసరి అనసూయ డాక్టర్ సీతక్క



**ఏటూర్ నాగారం డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, తాడ్వాయి మండలాల పాస్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు. క్రిస్మస్ సందర్భంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనికి మంత్రి ధనసరి అనసూయ సీతక్క బుధవారం హజరై ఏటూరునాగారం బిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకలలో మంత్రి సీతక్క ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో అక్కడక్కడ గ్రామాలలో చర్చిలు వివిధ రకాల అభివృద్ధి పనులకు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది. భిన్న మతాలు, భిన్న మార్గాలైన కానీ గమ్యం ఒకటే శాంతి, ప్రేమ, సహనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా,తహసీల్దార్ అధికారులు, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ కోసం గొర్రెలు,మేకలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

సర్పంచ్ కొండం రంగారెడ్డి



**రాయపర్తి డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోపశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కిష్టాపురం మరియు కొండూరు గ్రామాలలో గొర్రెలకు మరియు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను అందించడం జరిగింది. సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రైతన్నలు తమ జీవాల సంరక్షణ కోసం మందన పెంపుదల చేయడం కోసం గొర్రెలు మేకలకు నటల మందులు సకాలంలో వేయించి వ్యాధిని అరికట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టాపురం గ్రామ సర్పంచ్ కొండం రంగారెడ్డి, ఉప సర్పంచ్ సోమ నరసయ్య కొండూరు గ్రామ సర్పంచ్ రాయిని యాకన్న మరియు మండల పశువైద్యాధికారినీ డాక్టర్ శృతి మరియు సిబ్బంది ఎం వెంకటయ్య టి గణేష్ పాల్గొనడం జరిగింది.

## గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తాం

- కన్నెపల్లిలో సారలమ్మ దర్శనం చేసుకున్న మంత్రి సీతక్క



**ఏటూర్ నాగారం డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుదవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లోని కన్నేపల్లి గ్రామంలో వృద్ధులకు, గ్రామస్తులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దట్టమైన అడవి ప్రాంతమైన కన్నేపల్లి గ్రామంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దుప్పట్లు, స్వేటర్లు పంపినీ చేయడం జరుగుతుందని గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తామని గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, తహసిల్దార్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ చేసిన సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

తుంగతుర్తి, డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి): గొర్రెలకు నటల నివారణ మందులు వేయడం వలన జీవాలు ఆరోగ్యకరంగా ఉంటాయని లేకుంటే ఆకలి మందగించి మేత మేయకపోవడం వలన జీవాలు బక్క చిక్కి పోతాయని



సర్పంచ్ కుంచాల శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ ఆదేశాల మేరకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ మండల పరిధిలోని అన్నారం గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ...మండలంలోని గ్రామాలలో ఈ నెల 22 నుండి 31 వరకు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామాలలో జీవాలు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మొత్తం 3200 గొర్రెలకు 310 మేకలకు నక్కల నివారణ మందులు తాగించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సరిత, వార్డు సభ్యులు ఉమా శ్యాంప్రసాద్, బింగి వెంకటేశ్వర్లు, వి ఏ ఎన్ రవికుమార్ గోపాల మిత్రులు, గొర్రెల పెంపకం దారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చాణిక్య స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కోదాడ టౌన్,డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని శ్రీ చాణిక్య స్కూల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలా




డింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.విద్యార్థులు సాంటాక్లాజ్ వేషధారణలో ఆకట్టుకోగా, క్రిస్మస్ కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రసంగాలు చేశారు. అలాగే యేసుక్రీస్తు జన్మకు సంబంధించిన ఘట్టాలను నాటికలు, పాటలు, నృత్యాల ద్వారా చక్కగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రేమ, శాంతి, మానవత్వ సందేశాన్ని అందించే క్రిస్మస్ పండుగను విద్యార్థులు ఆచరణలో పెట్టుకోవాలని సూచించారు. సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్,బాలకృష్ణారెడ్డి, టీచర్లు త్రివేణి, ఉష, హేమ, సాహితీ సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. చివరగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

# పాలనలో తొలి అడిగే ప్రజాసేవ

## మిషన్ భగీరథ నిలిచినా... ప్రజల దాహార్తి తీర్చిన నూతన సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

తుంగతుర్తి, డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి): మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామంలో తీవ్ర నీటి కొరత ఏర్పడిన వేళ, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి ప్రజల



దాహార్తిని తీర్చారు.మిషన్ భగీరథ మోటర్ల పైపుల మరమ్మత్తుల కారణంగా గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆలస్యం చేయకుండా రెండు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని గ్రామానికి తెప్పించి ప్రతి వార్డుకు పాలకవర్గం సభ్యులతో కలిసి పంపిణీ చేయించ దంతోపాటు గ్రామంలో ఉన్న వీధులలో నిరుప యోగంగా వెలగకుండా ఉన్న స్ట్రీట్ లైట్లను తొలగించి కొత్తవి అమర్చారు.ఈ చర్యతో క్రిస్మస్ పండుగ జరుపు కుంటున్న ప్రజలకు తాత్కాలికంగా అయినా ఊరట లభించింది. పాలనలోకి వచ్చిన వెంటనే సమస్యలపై దృష్టి సారించి ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ పాలనపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మిషన్ భగీరథ నీరు శాశ్వతంగా అందేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.



# ప్రపంచ వ్యాప్తంగా మొత్తం జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్

## క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది
## ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం : ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి, డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి): ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ పండుగని,తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ స్పష్టం చేశారు. బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో క్రిస్మస్ ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పాస్టర్లకు, సువార్తికులకు, తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన ప్రేమ విందు కార్యక్రమానికి ముఖ్య ముఖ్యఅతిథిగా హాజరై పాస్టర్ల తో కలిసి కేక్ ని కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏసుప్రభు బోధనల స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.మానవులు ఎప్పుడూ ప్రేమను, కరుణను, క్షమను కలిగి ఉండాలని ఏసు క్రీస్తు చేసిన బోధనలు మానవాళికి అనుసరణీయమని అన్నారు.ప్రతి ఒక్కరూ క్షమా గుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సంతోషంగా ఉంటుందన్నారు. ఏసుక్రీస్తు ఈ లోకంలోని ప్రజలందరికీ ప్రేమ, అప్యాయతను నేర్పించారని, ఎదుటివారిని ప్రేమించే గుణం మనలో ఉండాలని, ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటించాలని పేర్కొన్నారు.ప్రతి పేదవాడు పండుగ రోజు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుస్తులను పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబు,తుంగతుర్తి తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్,డిపిఓ యాదగిరి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,సుంకరి జనార్ధన్,నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, లింగయ్య,కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,పాస్టర్స్ కేలోతు చంద్రశేఖర్, శ్రీ మోలు, కోట యాకూబ్, సుధీర్, పాస్టర్లు, కాంగ్రెస్ పార్టీ



మార్కెట్ కమిటీ చైర్మన్లు, గ్రామ పాలన అధికారులు మౌలానా, సంజీవ, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు వి. పి డానియల్, అధ్యక్షులు బాకీ పరంజ్యోతి, నూతన సర్పంచులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ సర్కార్

## విబీ – జీ రామ్ జీ' బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలి
## గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడాలి: సిపిఎం

మోత్కూరు డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, గ్రామీణ పేదలకు నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్ పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ... గ్రామాలలో వలసలు నివారించి స్థానికంగా పనులు కల్పించాలని వామపక్షాలు చేసిన అనేక పోరాటల ఫలితంగా 2005 లో యూపి (ఏ) ప్రభుత్వ హయాంలో వామపక్షాల మద్దతుతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం తెచ్చారని దానితో గ్రామీణ పేదలకు ఏడాదికి 100 రోజుల పనికల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుందని, కాని 2014 లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక క్రమేణా ఈ చట్టానికి తూట్లు పొడుస్తూ, నిధులని గణనియంగా తగ్గించడంతో పాటు ఈ చట్టం ద్వారా ఉపాధి పొందుతున్న గ్రామీణ కూలీల సంఖ్యను కూడ తగ్గించుకుంటూ వస్తుందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఎస్సి ఎస్టీ బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కూలీలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని కేంద్రం నిరుకార్చడం సరికాదని, ఇప్పుడున్న చట్టంలో కేంద్రం 90 శాతం రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని, కాని ప్రస్తుత బిల్లులో కేంద్రం నిధులను 60 శాతానికి కుదించి, 40 శాతం నిధులు రాష్ట్రలే భారించాలని పేర్కొనడం దారుణం అని అన్నారు.
ఇప్పటికే నిధులలేమితో అల్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు బారాలు మోపుతూ చట్టాన్ని నిరుకార్చే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును తొలగించి వికసిత భారత్ – గ్యారేంటి ఫర్ రోజ్ గార్ అండ్ అజీవక మిషన్ గ్రామీణ్ 2025 ( విబీ – జీ రామ్ జీ ) గా మార్చి బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సంప్రదాయలను తుంగలో తొక్కి, ప్రతిపక్షాలు మాట్లాడే సమయం ఇవ్వకుండా బిల్లు అమోదించారని విమర్శించారు. గాంధీ పేరును భరించలేని శక్తులే ఆయన ఆలోచనలతో రూపుదిద్దుకున్న గ్రామీణ పేదల ఉపాధి హక్కును హరించెందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. ఉపాధి హక్కు రక్షణకోసం ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధమా కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు డిసెంబర్ 24 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో అకాలంగా మృతి చెందిన కల్లెపు సిద్ధమ్మ కుటుంబా సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు జాలపు సురేందర్ రెడ్డి పరామర్శించి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి 5000 రూపాయలు ఆర్థిక



సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెంట్ సర్పంచి దూసరి రాఘవేంద్ర, గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలయ్య, సీనియర్ నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మాటూరు సర్పంచ్ గా సిద్ధులు ప్రమాణ స్వీకారం

## పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తా

ఆలేరు డిసెంబర్ 24( ప్రజా జ్యోతి) అందరితో కలిసి మెలిసి ఉంటూ పార్టీలకు అతీతంగా గ్రామంలో అభివృద్ధి



చేసేందుకు పార్టీలకు అతీతంగా పనిచేస్తానని మాటూరు గ్రామ నూతన సర్పంచ్ జనే సిద్ధులు అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలంలోని మాటూరు గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచి గా ప్రమాణ స్వీకారం చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకవర్గంతో కలిసిమెలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ముందుగా గ్రామంలో నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క ఓటర్కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామంలో నీటి సమస్య పారిశుద్ధ సమస్య వీధిలైట్ల సమస్య రాకుండా చూసుకుంటామన్నారు. గ్రామం అభివృద్ధి జరిగేందుకు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి జరిపిస్తానన్నారు. మండలంలో అన్ని గ్రామాల కన్నా మాటూరు గ్రామానికి నిధులు ఎక్కువ తీసుకోవచ్చి అభివృద్ధి జరిపించేందుకు కృషి చేస్తామన్నారు. అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామంలో సర్పంచ్ గా కాకుండా ఒక సేవకుడిగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బైరపాక రాములు, వార్డు సభ్యులు పిల్లల మరి సౌమ్య, నర్సింలు ,శ్రీనివాస్, నరేష్, రమాదేవి, పరశురాములు, పంచాయతీ కార్యదర్శి సాయిరాం, కారోబార్ శ్రీకాంతు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పారునంది భాస్కర్, కొల్లూరు గ్రామ ఉపసర్పంచ్ గాజుల దశరథ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, కారే రమేష్, మస్తాన్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


నాంపల్లి, డిసెంబర్,24(ప్రజా జ్యోతి): క్రిస్మస్ అనేది ప్రేమ, శాంతి, కరుణలను బోధించే మహనీయుడైన యేసు క్రీస్తు జన్మదినం. ఈ పండుగ మనకు పరస్పర ప్రేమ, సహనభావం, సేవా మనస్తత్వాన్ని నేర్పుతుందని గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. బుధవారం నాడు నాంపల్లి గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు శాంత క్లాస్, వివిధ వేషధారణలతో అలరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మన హృదయాల్లో ద్వేషాన్ని విడిచిపెట్టి, ఆనందాన్ని పంచుకోవాలి. పేదలకు సహాయం చేయడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ద్వారా నిజమైన క్రిస్మస్ ఆనందాన్ని పొందగలం.



ప్రేమ, త్యాగాలకు ప్రతీకగా నిలిచేదే క్రిస్మస్ వేడుకలు అన్నారు ఏసుక్రీస్తు చూపిన ప్రేమ అనురాగాలు ప్రజల జీవనశైలికి క్రీస్తు మార్గం ద్వారా అనుసరణీయమని తెలిపారు..ఈ క్రిస్మస్ అందరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలను తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు రాధారాణి, జయగీత, సుమలత మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు మేజర్ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే

హాలియా,డిసెంబర్24(ప్రజా జ్యోతి) హాలియా మున్సిపాలిటీ గుండా ప్రవహించే పేరూరు మేజర్ లో విపరీతంగా గడ్డి,పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో కాలువలో



ప్రవహించే నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారింది.దీంతో మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులోకి నీరు చేరడంతో ఆవాసాలు దెబ్బతింటున్నాయి. ఇట్టి సమస్యపై వార్డు ప్రజలు స్థానిక నాయకులు గౌని రాజా రమేష్ యాదవ్ కు తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.తక్షణమే ఎమ్మెల్యే జై వీర్ స్పందించి జెసిబిని ఏర్పాటు చేసి బుధవారం కాలువలోని వ్యర్ధాలు,పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యే జై వీర్ రెడ్డికి స్థానిక నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# పూర్తికానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## 16 కొనుగోలు కేంద్రాల మూసివేత:ఏపీఎం అశోక్

తుంగతుర్తి, డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి): రబి సీజన్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు త్వరలో పూర్తికానున్నాయని ఏపిఎం అశోక్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా ఐకెపి ఆధ్వర్యంలో 22 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా బుధవారం వరకు 16 సెంటర్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సీజన్లో దొడ్డ రకం దాన్యం 97953 క్వింటాలు కొనుగోలు చేయగా 130073 క్వింటాలు సన్న రకం ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 4312 మంది రైతుల వద్ద నుండి 228026 క్వింటాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు.



# ఆలేరులో సెమీ క్రిస్మస్ వేడుకలు

ఆలేరు డిసెంబర్ 24( ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని బిసీ కాలనీలో బుధవారం సెమీ క్రిస్మస్



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమా శాంతి ఐక్యత భావాలు పెంపొందించాలని ఉంటాయంటూ ప్రార్థన చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రవికుమార్, జూకటి రవీందర్ , పంతం కృష్ణ, రవీందర్ రెడ్డి, సుధీర్ కుమార్, సీనియర్ జర్నలిస్టు సిరిగిరి స్వామి, దూడల సాగర్, పరమేష్, సత్యనారాయణ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# మేకలకు ,గొర్రెలకు ఉచిత నట్టాల నివారణ మందుల పంపిణీ

## మండల పశువైద్యాధికారి చైతన్య

ఆలేరు డిసెంబర్ 24( ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో గ్రామ సర్పంచ్ పసుల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో 433 గొర్రెలకు 90 మేకలకు ఉచిత నటల నివారణ మందుల ను



మండల పశువైద్యాధికారి చైతన్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవాలకు మందు తాగించారు. అనంతరం మాట్లాడుతూ నట్టల నివారణ మందుల ద్వారా జీవాలలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దంతు రి స్వామి, చంద్రశేఖర్, గొర్రెల కాపరులు ఆరే నర్సయ్య, మక్కాల రాములు, ఎల్లమ్మ, పశు వైద్య సిబ్బంది రమా, స్వామి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కోర్టు డ్యూటీ ఆఫీసర్ అవార్డు అందుకున్న కానిస్టేబుల్ ప్రవీణ్

తుంగతుర్తి, డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో కోర్టు డ్యూటీలు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ టి.ప్రవీణ్ కుమార్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. బుధవారం సూర్యాపేటలోని ఎస్పీ కార్యాలయంలో 2025వ సంవత్సరంలో కోర్టు డ్యూటీలో భాగంగా ఉత్తమ ప్రతిభ ప్రదర్శించినందుకు గాను ఎస్పీ నరసింహ చేతుల మీదుగా బెస్ట్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ అవార్డు అందుకున్నారు. దీంతో సిఐ నరసింహారావు,ఎస్ఐ క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది ఆయనను అభినందించారు.



## ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ

రెంజల్, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి ):
రెంజల్ మండలంలోని నీల గ్రామంలో గల గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ



మందులను సర్పంచ్ యోగేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యోగేష్ మాట్లాడుతూ గ్రామంలో గల పెంపుడు జీవలను సాదుకునే వారందరూ ఈ నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాయిని సుభద్ర వినోద్,వార్డ్ మెంబర్లు అశోక్, రాజేందర్, సాయి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు తుంపల్లి క్రీడాకారులు ఎంపిక

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 24 (ప్రజా జ్యోతి)
రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు సిరికొండ మండలం తుంపల్లి పాఠశాల క్రీడాకారులు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా మారింది. ఈ నెల 23న నిజామాబాద్ డీఎస్ఏ గ్రౌండ్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల హాకీ ఎంపిక పోటీల్లో తుంపల్లి క్రీడాకారులు ప్రతిభావంతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు బుధవారం పీడీ



నాగేష్ తెలిపారు.రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఈ నెల 25 నుంచి 27 వరకు మహబూబ్‌నగర్ జిల్లా కడకుంట్లలో జరగనున్నట్లు ఆయన వివరించారు. ఈ పోటీలకు అఖిల, రూపిక, అశ్విని, వైదిక సంస్కృతి, బి.అఖిల, పల్లవి ఎంపిక కావడం విశేషం. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను సిరికొండ మండల విద్యాశాఖ అధికారి పి. రాములు, తుంపల్లి పాఠశాల ఫ్యాక్ హెచ్‌ఎం మనోహర్, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్, వీడీసీ సభ్యులు ఘనంగా అభినందించారు. క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో పీజీ, ఇంటిగ్రేటెడ్ కోర్సుల పరీక్ష ఫీజు తేదీల ప్రకటన

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 24 (ప్రజా జ్యోతి)
తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ మరియు ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సులకు సంబంధించిన రెగ్యులర్ పరీక్షలు 2026 జనవరి నెలలో నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే. సంపత్ కుమార్ తెలిపారు. ఈ పరీక్షలు పీజీ కోర్సులు ఎం.ఏ., ఎం.ఎస్‌డబ్ల్యూ., ఎం.ఎస్సీ., ఎం.కాం., ఎంబీఏ., ఎంసీఏ., అలాగే ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సులు (ఏపీహెచ్‌ఈ, ఐపీసిహెచ్) మూడవ, ఐదవ సెమిస్టర్‌లు మరియు ఐఎంబీఏ మూడవ, ఐదవ, తొమ్మిదవ సెమిస్టర్‌లకు (థియరీ, ప్రాక్టికల్) సంబంధించి నిర్వహించబడతాయని తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లింపు మరియు దరఖాస్తు పత్రాల సమర్పణకు అపరాధ రుసుము లేకుండా జనవరి 5, 2026 వరకు అవకాశం ఉందన్నారు. రూ.100 అపరాధ రుసుముతో జనవరి 7, 2026 వరకు ఫీజు చెల్లించవచ్చని వెల్లడించారు. పరీక్ష ఫీజు వివరాలు ఈ విధంగా ఉన్నాయని తెలిపారు: ఎం.ఏ., ఎం.ఎస్‌డబ్ల్యూ., ఎం.ఎస్సీ., ఎం.కాం., ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సులు (ఏపీహెచ్‌ఈ – అన్ని సబ్జెక్టులు): రూ.500 ఐపీసిహెచ్ (అన్ని సబ్జెక్టులు): రూ.600 ఎంబీఏ., ఐఎంబీఏ., ఎంసీఏ. (అన్ని సబ్జెక్టులు): రూ.800 పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలంగాణ విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ఆచార్య కే. సంపత్ కుమార్ తెలిపారు.

## కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

సదాశివనగర్ డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)
గ్రామీణ ప్రజల్లో సామాజిక చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సదాశివనగర్



మండలం ఉత్తునూరు గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కామారెడ్డి జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు తమ నాటికలు, పాటలు, స్కిట్ల ద్వారా ప్రజలకు ప్రజాపాలన, 6 గ్యారంటీ లు, అభివృద్ధి సంక్షేమ పథకాలు, తడి చెత్త పొడి చెత్త, ప్లాస్టిక్ నివారణ, పరిసరాల పరిశుభ్రత, గంజాయి డ్రగ్స్ అంశాలపై స్వచ్ఛత, ఆరోగ్యం, మద్యపానం దుష్పరిణామాలు, బాలికల విద్య, ప్రభుత్వ పథకాల వినియోగం వంటి అంశాలను కళారూపంలో ప్రజలకు వివరించారు. కళాబృందం ప్రదర్శించిన కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మార్పుకు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యం. శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాహుల్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం

సదాశివనగర్ డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)
సదాశివనగర్ మండలంలోని గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం పద్మాజీవాడి ఎక్స్ రోడ్లో ఘనంగా నిర్వహించారు. బాపురెడ్డి టీచర్ సర్పంచ్లం దరికీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు ఒకే వేదికపై కలుసుకుని పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.
గ్రామ పంచాయతీల బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సర్పంచులు అభిప్రాయపడ్డారు. నూతన బాధ్యతలు చేపట్టిన సర్పంచులు ప్రజల నమ్మకానికి తగిన విధంగా పనిచేస్తామని అన్నారు.



# నూతన సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు సన్మానం

### కాంగ్రెస్ బలోపేతానికి కలిసి పనిచేయాలి: రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 24 (ప్రజా జ్యోతి):







గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఘనంగా సన్మానించారు. నగరంలోని కంటేశ్వర్ బైపాస్ వద్ద ఉన్న నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామ సర్పంచ్ రాజేందర్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు శాలువాలు కప్పి ఘనంగా అభినందించారు. అలాగే జక్రాన్‌పల్లి, అర్గుల్ గ్రామాలకు చెందిన వార్డ్ మెంబర్లు, సిరికొండ మండలం రావుట్ల గ్రామ వార్డ్ మెంబర్లను కూడా సత్కరించారు. డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్‌కు చెందిన పలువురు టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడమే సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్ల ప్రధాన బాధ్యత అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని సూచించారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలోపేతం అవుతోందని, మరో ఐదేళ్లు అధికారంలో కొనసాగేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులు నిరుత్సాహపడకుండా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత దగ్గర కావాలని సూచించారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి

### పార్టీ జెండా మోసిన ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలవాలి: నా రెడ్డి మోహన్ రెడ్డి

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 24 (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ఆరోగ్య, జీవిత బీమా సౌకర్యం కల్పించి పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలవాలని కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ప్రభుత్వ సలహాదారుడు, కార్పొరేషన్ చైర్మన్ షబ్బీర్ అలీకి వినతి పత్రాన్ని అందజేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులకు బీమా సౌకర్యం కల్పించి, ఆపద సమయంలో వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచిందని గుర్తు చేశారు. అయితే పార్టీ అధికారం లోకి వచ్చిన అనంతరం వివిధ కారణాల వల్ల కార్యకర్తలకు ఎలాంటి బీమా సౌకర్యం కల్పించలేకపోయిన పరిస్థితి ఏర్పడిందన్నారు.
కావున కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణనలోకి తీసుకుని, సభ్యత్వం కలిగిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు రూ.5 లక్షల (అక్షరాల ఐదు లక్షల రూపాయలు) విలువైన ఆరోగ్య, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. పార్టీ జెండా మోసిన ప్రతి కుటుంబాన్ని కాపాడుకోవడం పార్టీ బాధ్యత అని, కార్యకర్తలను




నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మనుగడకే ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి తలెత్తుతుందని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి బలమని, వారి సంక్షేమం పట్ల అధిష్ఠానం ప్రత్యేక శ్రద్ధ చూపాలని నా. మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నా. మోహన్ రెడ్డితో పాటు రగోతం రెడ్డి, దయానంద్, శ్రీనివాస్, గంగారెడ్డి, లక్ష్మణ్, ఎల్లం, స్వామి, రెడ్డి నాయక్, సత్యం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభవేళ... వెలుగులతో మెరిసిన చర్చిలు

### ఏసు జన్మదిన వేడుకలకు సన్నద్ధమైన విశ్వాసులు

నిజామాబాద్ రూరల్, డిసెంబర్, 24 (ప్రజా జ్యోతి):
నేడు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా చర్చిలు పండుగ వాతావరణంలో ముస్తాబయ్యాయి. ఏసుక్రీస్తు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు క్రైస్తవ విశ్వాసులు ఆనందోత్సాహాలతో ఏర్పాట్లను పూర్తి చేశారు. చర్చిలన్నీ రంగురంగుల విద్యుత్ దీపాలతో, పుష్పాలతో, క్రిస్మస్ తారలతో అలంకరించబడ్డాయి. చర్చిల ప్రాంగణాల్లో ఏసు శిశువు జననాన్ని ప్రతిబింబించే బేత్లెహెం గుడిసెలు, తారల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాత్రివేళ చర్చిల వెలుగులు ఆధ్యాత్మిక శోభను మరింత పెంచుతున్నాయి. క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు, మిడ్‌నైట్ మాస్‌లకు ఏర్పాట్లు





పూర్తయ్యాయి. ప్రేమ, శాంతి, సోదరభావం అనే ఏసు సందేశాన్ని సమాజమంతటా చాటేందుకు చర్చిలు సిద్ధమయ్యాయి. పిల్లలు, యువత క్రిస్మస్ క్యారల్స్ పాడుతూ సందడి చేస్తుండగా, విశ్వాసులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు, పేదలకు ఆహారం, దుస్తుల పంపిణీ వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించేందుకు పలుచోట్ల చర్చిలు ముందుకొచ్చాయి. మానవత్వం, కరుణ, త్యాగం అనే ఏసు సందేశాన్ని ఆచరణలో చూపించాలన్న సంకల్పంతో విశ్వాసులు ఉన్నారు. క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో శాంతి భద్రతల దృష్ట్యా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టగా, భక్తులు క్రమశిక్షణతో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. వెలుగులు, ప్రార్థనలు, కీర్తనల మధ్య జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పర్వదిన వాతావరణం నెలకొంది.

## మహిళలకు టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ

రాజంపేట డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల పరిధిలోని బసన్నపల్లి





గ్రామంలో జల్ జీవన్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సొసైటీ ద్వారా 20 మంది మహిళలకు 30 రోజుల పాటు కుట్టు శిక్షణ అందించగా, శిక్షణ పూర్తయిన అనంతరం వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, హాజరై 20 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయడం అభినందనీయమని అన్నారు. టైలరింగ్ శిక్షణ ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రతి మహిళ అన్ని రంగాల్లో ముందుండేలా ప్రోత్సహించారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు శోభ మాట్లాడుతూ, జల్ జీవన్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ ద్వారా గ్రామీణ మహిళలకు టైలరింగ్ శిక్షణ అందించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలోనే కుట్టు శిక్షణతో పాటు స్కూల్ యూనిఫాం తయారీ కూడా నేర్పించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, గ్రామ సంఘం అధ్యక్షురాలు శోభ, వివోఏ సుజాత, ఓబి మౌనిక, జల్ జీవన్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి , ట్రైనర్ పద్మతో పాటు శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

### సేవాభావంతో ప్రజలకు అందుబాటులో ఉండాలి : పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ ఆర్ సి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):
బాన్సువాడ పట్టణంలోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతనంగా






ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన ప్రజాప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సేవ చేయాలని సూచించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో బలంగా నిలబడటానికి ప్రజాప్రతినిధుల కృషే కారణమని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.



## అయ్యప్ప ఆలయంకు లక్ష18వేలు విరాళం

ఎల్లారెడ్డి, డిసెంబర్–24(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిలో అయ్యప్ప ఆలయంలోని పడి మెట్టు కోసం లక్ష 18వేలు విరాళాన్ని బిజెపి నాయకుడు అయ్యప్ప భక్తుడైనసాయిరాం గౌడ్ అందజేశారు.గతంలో



నిర్వహించిన పూజలో ఒప్పుకున్న ప్రకారం ఈ విరాళాన్ని అందించారు.చెక్కును ఆలయ కమిటీ అధ్యక్షుడు పద్మ శ్రీకాంత్ కు అందించారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి చంద్రం స్వామి,ఆలయ పూజారి శ్రీనివాస స్వామి, నాగేష్ గురు స్వామి, మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, యాదగిరి స్వామి సంతు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

ఎల్లారెడ్డి, డిసెంబర్–24 (ప్రజా జ్యోతి)
ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో కలిసి బుధవారం ఎల్లారెడ్డి ఎంపీడీఓ తాహెరా బేగం, సోమిర్యాగాడి తాండ సర్పంచ్ మాలోత్ ప్రియాంక గణేష్ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు వేసి పనులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి మండల పరిధిలోని సోమిర్యగాడి తాండకు చెందిన లబ్ధిదారురాలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పరచి నిర్మాణ విధానాన్ని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాహెరా బేగం, సర్పంచ్ మాలోత్ ప్రియాంక గణేష్, ఎంపీవో ప్రకాష్, గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.



# విద్య ద్వారా సమూల మార్పులు.. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి

మెదక్ చేగుంట (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 24: విద్య ద్వారా నే వ్యక్తి జీవితంలో సమూలమైన మార్పులు జరుగుతాయని రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం మెదక్ జిల్లా చేగుంట మండలంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, విద్య ద్వారానే వ్యక్తులలో సమూల మార్పులు జరుగుతాయి అన్నారు. చేగుంట గ్రామపంచాయతీకి కొత్త భవనం,చేగుంట మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. మొత్తం 38 మందికి గాను 3,804,408 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించారు.రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలైతున్నాయి అన్నారు. అర్హత గల వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు .
వచ్చే సంవత్సరానికి నియోజకవ ర్గానికి మరో 3,500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుంద



న్నారు.పోయిన విద్యా సంవత్సరానికి 50,000 మంది టీచర్లను భర్తీ చేశామని, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల కరెంటు, సన్న బియ్యం లాంటి మహత్తర కార్యక్రమాల అమలైతున్నె అన్నారు. పింఛన్ల పెంపు విషయంలో ముఖ్యమంత్రి గారితో నిన్న సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.త్వర లోనే పింఛన్ల పెంపు కార్యక్రమం మొదలవు తుందన్నారు.
దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు, పేదింటి ఆడపిల్లలకు ఉపయోగపడాలని గత ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గ్రామాల్లో సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి నిధులు మంజూరు చేయాలని తెలిపారు.



ఇటీవల కురిసిన భారి వర్షాలకు పల్లెల్లో, తండాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, ట్రాన్స్ఫార్మర్ సమస్యలు , కరెంటు సమస్యలు, మంచినీటి సమస్యలు అంగన్వాడి సమస్యలు ఉన్నాయని, దుబ్బాక నియోజకవర్గం కోసం ప్రత్యక్ష సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రికి వివరించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ,శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర, తాసిల్దార్ ఆర్ ఐ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 24 : మెదక్ మండలం గుట్టకింద పల్లి గ్రామానికి చెందిన అయితరాబోయిన చంద్రం ఇటీవల ప్రమాదవశాస్తూ విద్యుత్ షాక్ తో మరణించారు.ఈవిషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ



స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం గుట్టకిందపల్లి గ్రామానికి చేరుకొని చంద్రం భార్య భవానిని పరామర్శించి, మనోధైర్యాన్ని తెలిపి భరోసాని చ్చారు.ఈ సందర్భంగా రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వీరి వెంట మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్,మెదక్ మాజీ ఎంపీపీ కొత్తపల్లి. కిష్టయ్య,నాయకులు రాములు,రవి సుధాకర్,నాగమల్లు, శేఖలు,శంకరయ్య, పెంటయ్య,ఆగం,యాదగిరి తదితరులు ఉన్నారు.

# ఈ తక్షిల మహా జ్ఞాన వృక్షం పోటీ ప్రపంచంలో ధీటుగ విద్య క్రీడ లో ఫలితాలు

### రాష్ట్రస్థాయి ఎస్ జీ ఫ్ హాకీ పోటీలకు ఈ తక్షిల విద్యార్థులు ఎంపిక కరస్పాండెంట్ శరత్ కుమార్

నారాయణఖేడ్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతానికి ఈ తక్షిల విద్యాలయం మహా జ్ఞాన వృక్షంల వెలుగుతుందని ఈ తక్షిల కరస్పాండెంట్శరత్ కుమార్ బుధవారం తెలిపారు,ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ..... పోటీ ప్రపంచంలో ధీటుగ విద్యార్థులు. విద్య, క్రీడ సంస్కృత, క్రీడలో అన్ని రంగల్లో సత్ఫలితాలు ఇస్తున్నారని రాష్ట్రస్థాయి ఎస్ జీ ఫ్ హాకీ పోటీలకు ఈ తక్షిల విద్యార్థులు ఎంపిక కావడం ఈ ప్రాంతానికి గర్వకారణమని, విద్యార్థులు ఉత్తమ బోధనను స్వీకరించి జ్ఞానవంతులై ప్రపంచంలో నాలుగు దిక్కుల ఓ వెలుగు వెలిగే విధంగా ఈ తక్షిల ఉపాధ్యాయ బృందం సమన్వయంతో టెక్నాలజీని ఉపయోగిస్తూ మెలకువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని దాని ఫలితమే మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా హాకి ఎస్ జీ ఫ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మైదానంలో అండర్ 14 బాల బాలికల జట్టు ఎంపిక చేయడం జరిగినదన్నారు. నారాయణఖేడ్ ఈ తక్షిల పాఠశాల విద్యార్థులు లాస్య రెడ్డి, లలితాంబిక, మేరీ ఉత్తమ ప్రతి ఘనపరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు కరస్పాండెంట్ శరత్ కుమార్ తెలిపారు 24 నుంచి 26 వరకు వనపర్తి లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు మరియు ప్రిన్సిపల్ టీచర్స్ బృందం విద్యార్థులకు మరియు పి ఈ టి శ్రీనాథ్ కి అభినందనలు తెలియజేశారు.

# రవాణా శాఖ మంత్రిని కలిసిన గంగాధర్

కొండపాక డిసెంబర్ 24 ం(ప్రజా జ్యోతి):- కొండపాక మండల పరిధిలోని బందారం గ్రామంలో సర్పంచ్‌గా ఎన్నికైన కొలుపుల గంగాధర్ బుధవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బందారం గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు,



రహదారులు, ప్రజలకు సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ పరంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ భేటీలో గంగాధర్‌తో పాటు గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగుల వెంకట్. ర్యాగల రాజు. గంగుల మల్లేశం పాల్గొన్నారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో భద్రాచల ముక్కోటి పత్రిక ఆవిష్కరణ

- కత్తి కార్తిక కు ఆహ్వాన పత్రిక అందజేత
- రామకోటి రామరాజు రామభక్తి అమోఘం
- బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తిక గౌడ్

దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్ 24( ప్రజా జ్యోతి): భద్రాచల దేవస్థానంలో ఈనెల 30న కన్నుల పండుగగా జరిగే ముక్కోటి ఏకాదశి ప్రత్యేక





ఆహ్వానం పత్రిక దుబ్బాక బాలాజీ దేవాలయానికి ప్రతి సంవత్సరం అందజేస్తున్నామని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. భద్రాచలం దేవస్థాన ముక్కోటి ఏకాదశికి సంబందించిన గోడ పత్రికలు, కరపత్రాలు బుధవారం నాడు బాలాజీ దేవాలయంలో కత్తి కార్తిక గౌడ్ బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దుబ్బాక నుండి గోటి తలంబ్రాల కార్యక్రమం అద్భుతంగా గత 3 సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరం నిర్వహించి భద్రాచల కళ్యాణానికి పంపడం దుబ్బాక భక్తుల గణకీర్తి అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో మనందరిని బాగా స్వాములను చేస్తున్న రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం అని కొనియాడారు. అనంతరం కత్తి కార్తీక గౌడ్ గారికి, బాలాజీ దేవాలయానికి భద్రాచలం ఆహ్వాన పత్రికను రామకోటి రామరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వడ్లకొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి చింత రాజు , ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నర్సింహా చార్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో మెరుగైన వైద్య సేవలు

### తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులు, రిజిస్టర్లు మైంటైన్ చేయడంలో సిబ్బందికి అవగాహన అవసరం

### పశు వైద్య సేవలు విస్తృత పరచాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 24 : చేగుంట మండలంలో సుడిగాలి పర్యటనలో కలెక్టర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్యశాలను తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించి పలు సూచనలు చేశారు.మెదక్ జిల్లాలో గతంలో కంటే భిన్నంగా ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపడినవని, తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులు భద్రపరచడంలో, రిజిస్టర్ల నిర్వహణలో సిబ్బందికి అవగాహన అవసరమని, మండలంలో పశు వైద్య సేవలు విస్తృత పరచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. చేగుంట మండలంలో విస్తృతంగా పరిశీలించిన కలెక్టర్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. తప్పనిసరిగా సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు వైద్య సేవలు అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టరేట్ కార్యాలయంలో సీసీటీవీ కెమెరాల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును పర్యవేక్షించడం జరుగుతుందని ప్రజలందరూ సహకరించి ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి రికార్డు రూమ్లో భద్రపరిచిన రికార్డులను పరిశీలిస్తూ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించడం లేదని దీని మీద సిబ్బందికి సరైన అవగాహన లేకపోవడం శిక్షణలు నిర్వహించి అవగాహన పెంపొందించడం ద్వారా నైపుణ్యత కలిగి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తారని తద్వారా పారదర్శకత రెవెన్యూ కాలనీ లక్ష్యంగా ముందుకు పోతున్నామని చెప్పారు. తదుపరి పశువైద్యశాలను సందర్శించి పశువులకు అందుతున్న వైద్య సేవలు, టీకాలు నిర్వహణ సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో బీఆర్ఎస్'కు తిరుగులేదు: మాజీ మంత్రి హరీష్ రావు

### నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

### పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలి.. గెలుపొందిన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణ పరిధిలోని ఓ




ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీనే ఆదరిస్తున్నారని ప్రైవేట్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యుల 'ఆత్మీయ సమ్మేళన సభ'కు స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ బలపరిచిన అభ్యర్థులుగా విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు మెంబర్లను హరీష్ రావు ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామీణ స్థాయిలో పార్టీ జెండాను రెపరెపలాడించిన ప్రజాప్రతినిధులకు ఆయన సభ ముఖంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సభను ఉద్దేశించి హరీష్ రావు మాట్లాడుతూ.. "ప్రస్తుత పరిస్థితుల్లో కూడా పార్టీని నమ్మి ఆదరిస్తున్న రాష్ట్ర ప్రజలకు మేము రుణపడి ఉంటాం. పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత నూతన ప్రజాప్రతినిధులపై ఉంది. నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ ప్రభంజనం సృష్టిస్తుందని, తిరిగి అధికారాన్ని చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తమ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పిహెచ్ సి ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### రోగులకు మెరుగైన వైద్యం అందించాలి: జిల్లా కలెక్టర్ హైమావతి

### తిగుల్ పిహెచ్ సి ఆకస్మిక తనిఖీ

గజ్వేల్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, హాస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ హైమావతి వైద్య సిబ్బందికి ఆదేశించారు. బుధవారం జగదేవపూర్ మండలం తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా హాస్పటల్ సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో జరుగుతున్న అభివృద్ధి మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్పటల్ చుట్టూ ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. హాస్పిటల్ అభివృద్ధి మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. హాస్పిటల్ మరమ్మత్తు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే సదరు కాంట్రాక్టు పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే హాస్పిటల్ కి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని రోగుల పట్ల నిర్లక్ష్యం వహించ వద్దని వైద్య సిబ్బందికి ఆదేశించారు.మహిళ సర్పంచ్ గా గెలవడం సంతోషామని, మహిళ సర్పంచ్ గా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకరావాలని జిల్లా కలెక్టర్ హైమావతి గ్రామ సర్పంచ్ రజితకు సూచించారు. మహిళగా సర్పంచ్ గెలవడం సంతోషామని, గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. హాస్పిటల్ లో పారిశుధ్య నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. తిగుల్ ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబఉంచు



కోవాలనిఉందని, సిబ్బంది కొరత లేకుండా చూడాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు బట్టు దయానంద్ రెడ్డి జిల్లా కలెక్టర్ హైమావతి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వైద్య సిబ్బంది కొరత ఉంటే సంబంధిత రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకపోవాలని చెప్పారు. అనంతరం దయానంద్ రెడ్డి మాట్లాడుతూ బాధ్యత గల జిల్లా కలెక్టర్ ఇలా సమాధానం ఇవ్వడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్యుడు రాజశేఖర్, సర్పంచ్ రజిత, వైద్య సిబ్బంది నారాయణ, నీరజ, గ్రామ నాయకులు ఐలయ్య, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గణిత సదస్సులో పాల్గొన్న కుకునూరుపల్లి ఉపాధ్యాయుడు

కొండపాక డిసెంబరు 24( ప్రజా జ్యోతి): జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో అజ్మీర్ రాజస్థాన్ రీజనల్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు



నిర్వహించిన 14వ జాతీయ గణిత సదస్సులో కుకునూరు పల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు విరుపాక అజయ్ రెడ్డి పాల్గొన్నట్టు ఎంఈఓ బచ్చలి సత్తయ్య తెలిపాడు. ఈ సదస్సు ఈనెల 22 నుంచి 24 వరకు అజ్మీర్ లో జరిగింది. గణిత సదస్సులో అజయ్ రెడ్డి గణిత విద్యలో ఉద్భవిస్తున్న ధోరణులు అనే అంశంపై వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణిత సదస్సులో పాల్గొన్న అజయ్ రెడ్డిని ఎంఈఓ సత్తయ్య ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తా

### సర్పంచ్ బూర్గుల మానస సురేందర్ రావు

కొండపాక డిసెంబర్ 24( ప్రజా జ్యోతి):- వెలికట్ట గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల



నిర్మాణ పనులను సర్పంచ్ బూర్గుల మానస సురేందర్ రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ శిల్పా నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకుని బిల్లులు రాని లబ్ధిదారులకు త్వరితగతిన బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ హౌసింగ్ ఏఈని కోరారు. అలాగే అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు త్వరగా మంజూరు అయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు. గ్రామంలోని పేదలందరికీ పక్కా ఇళ్లు అందే వరకు తన వంతు బాధ్యతగా పనిచేస్తానని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పాలకవర్గాన్ని సన్మానించిన డీలర్లు రేషన్ డీలర్ నుండి సర్పంచ్ వరకు

గజ్వేల్ డిసెంబర్ 24(ప్రజా జ్యోతి): చాలీచాలని కమిషన్ల తో సామాజిక సేవ లో ప్రథమ పౌరుడుగా నిలుస్తున్న రేషన్ డీలర్లు. గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం సంతోషకరమని రేషన్ డీలర్ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి షబానా తబ్సుం అజీజ్,జిల్లా ఉపాధ్యక్షులు చెక్కల రమేష్ లు అన్నారు. బుధవారం జగదేవపూర్ మండలం తీగుల్ నర్సాపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఏలూరి





సంధ్యా శ్రీనివాస్, ఉప సర్పంచ్ కంచర్ల స్వామిలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవ కోసం అనునిత్యం పరితపించే రేషన్ డీలర్లు సర్పంచులుగా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. సరిపడ జీతం లేకున్నా సమాజసేవే నాకు ఇష్టం అన్నట్లుగా సంధ్యా శ్రీనివాస్ ముందుండడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో రేషన్ డీలర్లు మరిన్ని ఉన్నత పదవులలో ఎన్నిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నూతన సర్పంచ్ గా ఉపసర్పంచుగా ఎన్నికైన సంధ్యా శ్రీనివాస్,స్వామిలను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ కొండపోచమ్మ టెంపుల్ లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శులు గాండ్ల అన్నపూర్ణ నర్సింలు, చెప్యాల రాజు, కార్యవర్గ సభ్యులు లింగాల పరమేశ్వర్, సయ్యద్ మునీర్, దేవసాని బలరాం, గ్రామస్తులు కనకా రెడ్డి, కనకయ్య, కృష్ణ,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్ష

### చిన్న కోల్కొంద గ్రామ సర్పంచ్, బసెట్టి విశాల సంగమేష్



**మోమిన్ పేట డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** క్రిస్టమస్ వేడుకలను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ బసెట్టి విశాల సంగమేశ్వర్; మండల, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మించిన శుభ సందర్భంగా అందరికీ శాంతి సౌభాగ్యాలు చేకూరాలని ఆమె ఆకాంక్షించారు. క్రిస్టమస్ పండుగ అందరి జీవితాలను వెలుగులు నింపాలని, ఆనంద కాంతులు వెల్లు విరియాలని దేవుని ప్రేమ, కరుణ అందరి పైన ఉండాలని కోరారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో వికారాబాద్ పోలీసుల పనితీరు ప్రశంసనీయం

### యాన్యువల్ క్రైమ్ రేట్ నివేదిక విడుదల చేసిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా పోలీసు శాఖ 2025 సంవత్సరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సమర్థవంతంగా పనిచేసిందని జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా తెలిపారు. జిల్లాలోని యాన్యువల్ క్రైమ్ రేట్‌పై నివేదికను ఆమె విడుదల చేశారు. 2024తో పోలిస్తే 2025 సంవత్సరంలో (నవంబర్ వరకు) జిల్లాలో తీవ్ర నేరాలు స్వల్పంగా పెరిగాయి. 2024 లో 117 తీవ్ర నేర కేసులు నమోదు కాగా, 2025లో 122 కేసులు నమోదై 4.27 శాతం పెరుగుదల కనిపించిందన్నారు. ఆస్తి నేరాల విషయంలో కేసుల సంఖ్య తగ్గినప్పటికీ, ఆస్తి రికవరీ శాతం 44 శాతం నుంచి 52.5 శాతానికి పెరిగిందని తెలిపారు. మొత్తం రూ.1.39 కోట్ల విలువైన ఆస్తి కోల్పోగా, అందులో రూ.73 లక్షల విలువైన ఆస్తిని పోలీసులు తిరిగి స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. తీవ్ర నేరాల విశ్లేషణలో హత్యలు 22 నుంచి 25కి పెరిగాయని, లాభం కోసం జరిగిన నాలుగు హత్య కేసులు పూర్తిగా ఛేదించామని పేర్కొన్నారు. అత్యాచార కేసులు స్వల్పంగా తగ్గాయని, రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య కూడా కొంత మేర తగ్గిందన్నారు. కోర్టు తీర్పుల విషయానికి వస్తే, 2025లో ఇప్పటివరకు 462 కేసుల్లో నిందితులకు శిక్షలు పడినట్లు తెలిపారు. ఇందులో ఒక మరణశిక్ష, 13 జీవిత ఖైదులు విధించబడడం జిల్లా పోలీసుల దర్యాప్తు నాణ్యతకు నిదర్శనమన్నారు. ఎన్‌బీడబ్ల్యూ అమలు, మట్కా–జూదం కేసులు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు ట్రాఫిక్ ఫైన్ల రూపంలో రూ.3.61 కోట్లకు పైగా వసూలు చేశామని వెల్లడించారు. సైబర్ నేరాల విషయంలో జిల్లాలో 184 కేసులు నమోదు కాగా, కోర్టు ఆదేశాల మేరకు బాధితులకు రూ.91.76 లక్షల రీఫండ్ అందించామని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ --౧౧%, స్మైల్–౧% కార్యక్రమాల ద్వారా 39 కేసులు నమోదు చేసి, 311 మంది తప్పిపోయిన పిల్లలను సురక్షితంగా రక్షించినట్లు చెప్పారు. షీ–టీమ్స్ ఏహెచ్‌టియు ద్వారా మహిళలు, బాలల భద్రతపై 300 లకు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. 2025లో నమోదైన 25 హత్య కేసులు, 63 అత్యాచార కేసుల్లో 100 శాతం డిటెక్షన్ సాధించామని తెలిపారు. గంజాయి, అక్రమ రవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు చేపట్టామని వెల్లడించారు. స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా సీఈఐఆర్ ద్వారా 722 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి యజమానులకు అందించామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1741 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయగా, 'నేను సహేతం' కార్యక్రమం ద్వారా మరో 1339 సీసీటీవీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తంగా వికారాబాద్ జిల్లా పోలీసుల పనితీరు ప్రజల భద్రతకు నిదర్శనంగా నిలిచిందని జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా తెలిపారు.

# పాత కక్షలతోనే కోటపల్లి సర్పంచ్ భర్త పైన దాడి

### - ఆరుగురు నిందితుల అరెస్ట్
### - ధరూర్ సిఐ,రఘురాములు




**బంట్వారం,కోటపల్లి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** కోటపల్లి గ్రామ చరిత్రలో ఎన్నడు జరగని వింత ఘటన చోటు చేసుకుంది, ఈ ఘటన కోటపల్లి గ్రామానికి ఎంతో చెడ్డ పేరును తెచ్చిపెట్టింది ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని మనసులో పెట్టుకొని దానికి తోడు గతంలోని పాత కక్షలను మనసులో పెట్టుకొని ఒక వ్యక్తిపై హత్యాప్రయత్నానికి పాల్పడిన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ధరూర్ సీఐ రఘురాములు వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కోట్‌పల్లి గ్రామానికి చెందిన రుమల్ల సంగయ్యపై ఈ నెల 18వ తేదీ రాత్రి సుమారు 10:40 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు పథకం ప్రకారం దాడికి పాల్పడ్డారు. గతంలో ఉన్న గొడవలతో పాటు, ఇటీవల జరిగిన ఎన్నికల్లో తాము ఓడిపోయామనే కక్షను పెంచుకున్న నిందితులు, సంగయ్యను ఎలాగైనా కొట్టాలనే ఉద్దేశంతో ఈ దాడికి ఒడిగట్టారు. తీవ్రంగా గాయపడిన సంగయ్య పరిస్థితిపై ఆయన భార్య బసమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు లోతైన విచారణ చేపట్టారు. ఈ కేసులో ముమ్మర దర్యాప్తు జరిపి, నిందితులైన 1. మొహమ్మద్ షాకిర్, 2. ఆనేమ్ శివకుమార్, 3. మొహమ్మద్ అక్రమ్, 4. ఖురేషి అజ్మత్, 5. మొహమ్మద్ షాన్వాస్ మరియు 6. నక్కల బందయ్యలను అదుపులోకి తీసుకున్నారు. వీరంతా కోట్‌పల్లి గ్రామానికి చెందిన వారిగానే గుర్తించారు. నిందితులు తమ నేరాన్ని అంగీకరించడంతో వారిని అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కేసుపైన ఉన్నత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు రివ్యూ చేయడం జరుగుతుంది మరియు ఇట్టి కేసులో ఇంకా లోతైన విచారణ జరుపుతున్నాము. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిందితులపైనా రౌడీ సీట్ లు కూడా ప్రారంభించడం జరుగుతుంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించినా లేదా దాడులకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధరూర్ సీఐ రఘురాములు హెచ్చరించారు.

# అమీర్పేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

- అమీర్పేట గ్రామంలో ఆస్పత్రి ఏర్పాటు కోసం కృషి చేస్తా
- అమీర్పేట యువకులకు క్రీడా ప్రాంగణం వారి ఉద్యోగాల కోసం కృషి చేస్తా
- అమీర్పేట గ్రామ సర్పంచ్ పోతుల మల్లమ్మ
- సర్పంచ్ పోతుల మల్లమ్మ తనయుడు వార్డ్ మెంబర్ పోతుల నర్సింగ్




**మహేశ్వరం,డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి) :** అమీర్పేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అమీర్పేట గ్రామ సర్పంచ్ పోతుల మల్లమ్మ సర్పంచ్ పోతుల మల్లమ్మ తనయుడు వార్డ్ మెంబర్ పోతుల నర్సింగ్ అన్నారు.మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అమీర్పేట్ గ్రామ సర్పంచ్ పోతుల మల్లమ్మ అన్నారు. ఈ సందర్భంగా పోతుల మల్లమ్మ తనయుడు పోతుల నర్సింగ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. గ్రామంలో క్రీడా ప్రాంగణం, హాస్పిటల్ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలు మహిళలు యువకులు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 22న సర్పంచుల ప్రమాణ స్వీకరణలో భాగంగా గ్రామ సమస్యలపై దృష్టి పెట్టి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పోతుల మల్లమ్మ అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలు వాటర్ డ్రైనేజ్ సిసి రోడ్లు వీధిలైట్లు సమస్యలన్నిటిని పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని పోతుల మల్లమ్మ తనయుడు పోతుల నర్సింగ్ అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని ప్రజల సమస్యలను పరిష్కారం చేయడానికి ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటానని నేను ప్రజల మనిషి ప్రజా సంక్షేమం ప్రజాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.

# ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమి లేదు

- బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు
- పాలమూరు డీపీఆర్ ను వెనక్కి పంపిందంటే దానికి కారణం బిఆర్ఎస్ కాంగ్రెస్ కారణం
- తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి) :** ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమి లేదని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు.బుధవారం ,షాద్‌నగర్ నియోజకవర్గ జాగృతి ఇంచార్జ్ చీమల రమేశ్,జాగృతి సీనియర్ నియోజకవర్గ నాయకులు చలసాని విష్ణుమూర్తి,నాగని ప్రకాశ్‌తో కలసి నిర్వహించిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ నినాదంలో నీళ్ళు, నిధులు, నియమకాలు అందులో 'నీళ్లు' మొదటి అంశం. కానీ పదేళ్ల బీఆర్ఎస్ పాలన అనంతరం వెనక్కి తిరిగి చూస్తే దక్షిణ తెలంగాణకు గుండెకాయ వంటి 'పాలమూరు–రంగారెడ్డి' ఎత్తిపోతల పథకం కేవలం ఒక రాజకీయ నినాదంగానే ఉండి పోయిందే తప్ప ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి, జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమి లేదు బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలోనే పూర్తి చేశామని చెప్పుకొనే బిఆర్ఎస్ పాలమూరు ప్రాజెక్టును మాత్రం పదేళ్లపాటు పాతరేశారని వారు మండి పడ్డారు. ఇప్పుడు నిద్రలేసిన బిఆర్ ఎస్ నాయకులు ఇప్పుడు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై అవలంబిస్తున్న విధానం వల్ల 90 టీఎంసీల నుంచి 45 టీఎంసీలకు తగ్గించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రల వల్ల జిల్లాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుంది అని మొసలి కన్నీరు కారుస్తు రాజకీయ ఉనికికోసం మభ్యపెడుతున్నరని అన్నారు.బిఆర్ఎస్ బీజేపీతో ఉన్న స్నేహాన్ని కేవలం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారే తప్ప, తెలంగాణ ప్రాజెక్ట్ కు అనుమతుల కోసం ఒత్తిడి చేయలేదని అన్నారు.కేంద్రం పాలమూరు డీపీఆర్‌ను వెనక్కి పంపిందంటే దానికి కారణం బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల బాధ్యతారాహిత్యమని వారు మండిపడ్డారు.

## ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశాభివృద్ధి

### – సీబీఐ మాజీ జేడీ వి.వి.లక్ష్మీనారాయణ

**హైదరాబాద్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** దేశ సమగ్రాభివృద్ధి అనేది విద్యార్థులు, ఉపాధ్యాయుల పురోగతిపై ఆధారపడి ఉంటుందని సీబీఐ మాజీ జేడీ వి.వి లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. నగరంలోని ఓ హోటల్ లో బుధవారం జరిగిన హైబిజ్ టీవీ ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్–25 కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలకు 20కి పైగా పురస్కారాలు రావడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ ఛైర్ పర్సన్ డా.ప్రీతిరెడ్డి, సెల్ కాన్ గ్రూప్ ఛైర్మన్, ఎండీ వై.గురుస్వామి నాయుడు, టీవీ–5 న్యూస్ డైరెక్టర్ శ్రీనివాస్ మూర్తి, లైఫ్ స్పాన్ ప్రతినిధి నరేంద్ర రామ్ నంబుల, టీజీ, ఏపీ ఐఓసీఎల్ సీజీఎం ఏఆర్వీ బద్రీనాథ్, హైబిజ్ టీవీ ఎండీ ఎం.రాజ్ గోపాల్, హైబిజ్ వన్ ఫౌండర్ ఎండీ డా.జె.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.




## లార్డ్స్ స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు....





**బాలాపూర్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** బడంగ్పేట్ లార్డ్స్ స్కూల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను అందంగా ముస్తాబ్ చేశారు. విద్యార్థులు ప్రత్యేకమైన దుస్తుల వేషధారణతో ఏసుక్రీస్తు జనన దృశ్యాలను నాట్య ప్రదర్శన ద్వారా నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం లార్డ్ స్కూల్ విద్యా సంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి క్రిస్టియన్ సోదరీ, సోదరులుకు క్రిస్మస్ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇంచార్జ్ రేఖ సాగర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ పండుగకు ముస్తాబ్ అయినా చర్చలు గృహాలు




**మోమిన్ పేట డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని గ్రామాలలోని చర్చిలు ఇండ్లు అందంగా ముస్తాబ్ అయ్యాయి విద్యుత్ దీపాల అలంకరణ, నక్షత్రాలు క్రిస్మస్ ట్రీ లతో గ్రామం అంత పండగ వాతావరణంతో కళకళలాడుతుంది చర్చల్లో ప్రత్యేక ప్రార్థనలు గీతాలాపనలు నిర్వహించేందుకు ఏర్పాటు పూర్తయ్యాయి. క్రిస్టమస్ సందర్భంగా శాంతి సౌభ్రాతృత్వం ప్రేమను పెంపొందించుకోవాలని చిన్నారులు కొత్త దుస్తులు ధరించి ఆనందంగా పండుగను జరుపుకుంటున్నారు ఏసంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నా మోమిన్ పేట మండలం కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో క్రిస్టమస్ పండుగను భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేందుకు క్రైస్తవులు సిద్ధమయ్యారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ స్టేట్ యూనియన్ సర్వే ల్యాండ్ స్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షఢక్ సుధాకర్ మోమిన్ పేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు క్రిస్టమస్ వేడుకలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ శాంతి సౌభాగ్యాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు క్రిస్టమస్ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని ఇంటింటా ఆనంద కాంతుల వెలు బిరియాలని ఆయన ఆకాంక్షించారు.

## కిండర్‌లా స్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**పరిగి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాల గ్రామంలోని కిండర్‌లా స్కూల్లో సెమీ క్రిస్మస్ ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ బాబా అర్చన ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారుల ప్రదర్శనలు, క్రిస్మస్ గీతాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేడుకల సందర్భంగా స్నేహభావం, ఐక్యత, ప్రేమ సందేశాలను ఉపాధ్యాయులు వివరించారు. కిండర్‌లా స్కూల్లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి, పండుగ వాతావరణాన్ని మరింత ఆనందమయం చేశాయి.

## క్రిస్మస్ పండుగ శాంతికి ప్రతీక - అనిల్ కుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి కాలనీ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో స్థానిక నియోజకవర్గ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు జయ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్.ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ క్రీస్తు జననం ప్రపంచ మనుగడను క్రీస్తు పూర్వం.. క్రీస్తు శకంగా మార్చివేసింది. ప్రేమకు, శాంతికి ప్రతీకగా యావత్ ప్రపంచం ఎంతో సంతోషంగా జరుపునుకునే పండుగ గా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం క్రైస్తవ సమాజానికి అండగా ఉంటుందని. ప్రార్థన మందిరాలకు గతం కన్న ఎక్కువ నిధులు మంజూరు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవుల పట్ల తన ప్రేమను చాటుకున్నారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ సమన్వయకర్త జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,టీపీసీసీ కార్యదర్శి సామెల్ కార్తీక్‌తో పాటు యువజన, విద్యార్థి, కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు, స్థానికులు, కృపాగ్ని చర్చి సభ్యులు, పాస్టర్ జ్యోతి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వెస్లీ టీచర్స్ కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు ముద్దం మల్లికార్జున యాదవ్




**బోయిన్‌పల్లి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ పరిధిలోని వెస్లీ టీచర్స్ కాలనీలో మంగళవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు, యువ నాయకుడు ముద్దం మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున యాదవ్‌కు కాలనీ కమిటీ పెద్దలు శాలువాతో సన్మానించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ కమిటీ పెద్దలకు, కాలనీ వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లియోనార్డ్, సోలోమోన్, సుధాకర్, రత్నరాజు, జాన్, ఎనోచ్, ఎం.ఎల్., శాంసన్ మోసెస్, ప్రశాంత్ తదితరులతో పాటు భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## శ్రీ రాజరాజేశ్వరీ లలితా సత్సంగ్ కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**బోయిన్ పల్లి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** శ్రీ రాజరాజేశ్వరీ లలితా సత్సంగ్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ (కాలమానిని) ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం కంటోన్మెంట్ కుమ్మరిగూడలోని శ్రీ రాజరాజేశ్వరీ దేవాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి లలితా సత్సంగ్ కమిటీ సభ్యులకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణకు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు దేవాలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం కూడా పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ రవికాంత్, లలితా సత్సంగ్ కమిటీ సభ్యులు విజయలక్ష్మి, రుక్మిణి, అరుణ, టెంపుల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వీరలక్ష్మి, కుమారి, ప్రభావతి పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, టెంపుల్ కమిటీ చైర్మన్లు ప్రభాకర్ యాదవ్, వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తూప్రా నూతన సర్పంచ్ గొల్లూరి రాజుని సన్మానించిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదారం ఆంజనేయులు



**మహేశ్వరం డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి) :** చిన్న తూప్రా నూతన సర్పంచ్ గొల్లూరి రాజు ని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదారం ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సాహవంతుడు యువకుడు గొల్లూరి రాజు సర్పంచ్ గా గెలవడం సంతోషంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేసి తనకంటూ గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల రూరల్ , డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యవసాయ కళాశాల పొలాస లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన సభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్





ప్రొఫెసర్ జానయ్య ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య ,డీన్ జాన్సీ రాణి అసోసియేట్ డీన్ భారతి నారాయణ్ భట్,ఏ డి ఆర్ హరీష్ కుమార్ శర్మ ,సర్పంచ్ శంకరయ్య నాయకులు అడువల లక్ష్మణ్, కట్ల రాజేందర్ ,బాల ముకుందం, చెట్పల్లి సుధాకర్, బొలిశెట్టి గంగారెడ్డి ,జైరాం సురేష్, అంకం సతీష్, ప్రభాత్ సింగ్ ఠాగూర్ ,ములసపు మహేష్, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బకాయిలు ఏకమొత్తంగా చెల్లించాలి

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 24,(ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణ తహసీల్ చౌరస్తా లో తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యచరణ సమితి ఆధ్వర్యంలో రిటైర్మెంట్ బకాయిలు ఏక మొత్తంగా చెల్లించాలని చేస్తూ చేపట్టిన ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమానికి హాజరై సంఘీభావం తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి సేవలందించి పదవీ విరమణ చేసిన ఉ ద్యోగులకు రావలసిన బకాయిలను ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. రిటైర్మెంట్ అనంతరం పెన్షన్‌దారులు ఎదుర్కొంటున్న ఆర్థిక



ఇబ్బందులను ప్రభుత్వం గమనించి మానవీయ దృక్పథంతో సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం ద ృష్టికి సమస్యను వెల్లడించి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే.

## అమృత్ 2.0 పథకం లోని పనులను వేగవంతం చేయాలి

### జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 24, (ప్రజాజ్యోతి జగిత్యాల మున్సిపాలిటీల్లో జనాభా పెరుగుతున్న దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమృత్ 2.0 పథకం క్రింద నిధులు



మంజూరు చేయగా ఈ పథకం కింద వాటర్ ట్యాంక్లు, వాటర్ సంప్, పైప్ లైన్లు నిర్మిస్తున్నారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో పనులు కొనసాగుతున్న నేపథ్యంలో బుధవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ కోరుట్ల మున్సిపల్ పరిధిలో అమృత్ 2.%తో పథకం క్రింద నిర్మిస్తున్న పనులను మరియు లే అవుట్, బయో మైనింగ్ లో భాగంగా డంప్ యార్డులను పరిశీలించారు.ఈ పరిశీలనలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ ఈఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి కలవారిని గుర్తించాలి

చొప్పదండి ,డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి): చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రంను అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి(లెప్రసి) డాక్టర్ సుధా రాజేందర్, క్షయ నివారణాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి బుధవారం



సందర్శించారు.డాక్టర్ సుధా రాజేందర్ "లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్" ని పరిశీలించి సర్వే పటిష్టంగా చేయాలని, కుష్టు వ్యాధి కలవారిని గుర్తించాలని సూచిస్తూ, రికార్డులను పరిశీలించారు.డాక్టర్ రవీందర్ రెడ్డి టిబి కేసులను పరిశీలిస్తూ, టీబీ రిజిస్టర్ తనిఖీ చేశారు.కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కీర్తన, డాక్టర్ సురేందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.వెంకట్ స్వామి, హెల్త్ సూపర్వైజర్ జి. శ్రీదేవి, ఆశా కార్యకర్త వనజ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ ప్రధానమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 24,(ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం లోని స్థానిక తహసిల్ చౌరస్తా వద్ద బుధవారం రోజున విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి పద్మాకర్ నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్ బిజెపి సీనియర్ నాయకులు సీపెల్లి రవి లింగంపేట్ శ్రీనివాస్ మాట్లాడుతూ బంగ్లాదేశ్లో మన హిందువుల పైన జరుగుతున్నటువంటి మారణకాండను నిరసిస్తూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు బంగ్లాదేశ్ పాకిస్తాన్ రెండు దేశాలు విడిపోయి మన హిందువులు భారతదేశానికి వచ్చే వారిని అప్పుడున్న ప్రభుత్వం వారిని అడ్డుకోవడం జరిగింది ఆనాడు జరిగినటువంటి ఊచకోత ఇప్పటికీ హిందువుల పైన జరుగుతూనే ఉ ందని ఎలాగైనా బంగ్లాదేశ్ లో ఉ న్నటువంటి హిందువులను భారత ప్రభుత్వం చొరవ తీసుకొని వారిని కాపాడాలని దీప్తి చందు అనే ఒక హిందూ కేవలం దేవుడు అందరికీ సమానమే అని అన్నందుకు అతన్ని సజీవంగా నగ్నంగా ముస్లింస్ అందరూ కలిసి కొట్టి చంపి రోడ్డుపై విచక్షణ రహితంగా క్రూరంగా రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లి చెట్టుకు ఉరి తీయడం జరిగింది చనిపోయాడని తెలిసి కూడా వారి కోపాన్ని ఆపలేక చెప్పులతో కొట్టడం దానికి నిరసనగా,హిందువుల పైన జరుగుతున్నటువంటి దాడికి నిరసనగా



బంగ్లాదేశ్ ప్రధానమంత్రి యొక్క దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది ప్రతి హిందువులను కాపాడాలని భారత దేశంలో ఉన్నటువంటి ముస్లింలను కూడా ఏ విధంగా అయినా సరే వారి దేశాలకు పంపాలని రోహింగాలని మొత్తం ఎరివేయాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లాసహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, మామిడాల రాములు, అనుపురం శ్రీధర్, వడ్ల కట్ల భూమేష్, ఎదురుగట్ల పరంధామ్, రాజేంద్రప్రసాద్ బిజెపి సీనియర్ నాయకులు ఏసీఎస్ రాజు, అంకటి సుధాకర్, మాడిశెట్టి మల్లేశం , చీటీ శేఖర్ చిట్ల గంగాధర్ , బడే శంకర్ బ్రాహ్మణపల్లి రాజేందర్,బాలేటి శ్రీనివాస్ ప్రమోద్,నరేంద్ర శ్రీనివాస్, బిట్టు, నాగరాజ్, పులి శ్రీధర్, అశోక్ రావు ,మహిపాల్, భారత్ సురక్షా సమితి సభ్యులు హిందూ సంఘాలు తదితరులు పాల్గొన్నారు

## వైభోపేతంగా కరిమళవాసుడి పడిపూజ

కథలాపూర్, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలం తాండ్రియాలలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కేరళ సంప్రదాయ పద్ధతిలో కరిమళవాసుడికి నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవం వైభవంగా జరిగింది. స్వామి అయ్యప్ప.. శరణం అయ్యప్ప.. హరీర సుతనే.. బాల స్వామిని..బంగారు అయ్యప్ప అంటూ అప్పయ్యస్వామిని కొలుస్తూ ఆచార్యులు చక్రవర్తుల తేజ వైదిక నిర్వహణలో స్వామి వారికి ఎంతో వైభోపేతంగా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి 18 మెట్లను పూల మాలలతో అలంకరించి గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించి, ఉదయం గణపతి పూజతో ప్రారంభించి, సుదర్శన హోమం, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, కలశం, అమ్మవారి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలతో అష్టోత్తర శతనామావళి పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప



నామస్మరణంతో స్వాములు చేసిన భజనలతో భక్తి గీతాలతో వేదిక ప్రాంతం మార్మోగింది. అనంతరం స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అప్పయ్య దీక్ష స్వాములు, మహిళా భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ నూతన వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం

ముస్తాబాద్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ రంజాన్ నరేష్ మరియు 14వ వార్డు సభ్యులు రంజాన్ రాజలింగం ను క్రేజీ



ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొంది విజయం సాధించిన 4వ వార్డు సభ్యులు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రేజీ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. గ్రామ అభివ ృద్ధికి అంకితభావంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వార్డు సభ్యులు రంజాన్ నరేష్, రంజాన్ రాజలింగం మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు క ృతజ్ఞతలు తెలియజేస్తూ, ముస్తాబాద్ గ్రామ అభివ ృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రేజీ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, స్థానిక యువత మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహిళా సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి సత్కారం

కొనరావుపేట: డిసెంబర్.24(ప్రజా జ్యోతి) గ్రామాభివృద్ధి దిశగా సేవలందించేందుకు ముందుకు వచ్చిన నూతన పాలకవర్గానికి కొనరావుపేట మండలం పల్లిమక్త లో మహిళా సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్ ఉపసర్పంచ్ శ్రీనివాస్ వార్డ్ సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలోని మహిళ సంఘ భవనంలో బుధవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పాలకవర్గం చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి పనిచేయాలని కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తామని



హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు చిద్రవేణి భవిష్య సిసి రామచంద్ర రెడ్డి సిఏ వామ మహిత వివోలు ఓబి లు యాదవేణి లక్ష్మి సునీత మహిళా సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

## గొర్రెలకు నట్టాల నివారణ మందుల పంపిణీ

కొనరావుపేట:డిసెంబర్.24(ప్రజా జ్యోతి) కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో సర్పంచ్ జిన్నా అనుష మరియు వైద్యాధికారి ఆధ్వర్యంలో



గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ అనూష అనిల్ కుమార్ మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారులు సకాలంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేసి గొర్రెలను అనారోగ్యం బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు ఇందులో వార్డు మెంబర్ చిద్రవేణి నరేష్ గ్రామస్తులు జాగిరి శ్రీనివాస్ గౌడ్ వంగల శ్రీనివాస్ ఉత్తెం దేవయ్య లు ఉన్నారు

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్‌లో ఐపిఎస్ విద్యార్థుల ప్రతిభ....

### విద్యార్థుల అభినందించిన ప్రిన్సిపల్ కృష ప్రియ

సుల్తానాబాద్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి ): రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపిఎస్) విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాల ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి 24 తేదీలలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన 14





సంవత్సరాల బాలబాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఐపిఎస్ విద్యార్థులు ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎం. సంప్రీత్, ఏడవ తరగతి చదువుతున్న ఈ. వర్షిత ఉత్తమ ఆటతీరుతో బ్రాంజ్ మెడల్స్‌ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష, ప్రియ విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం పాఠశాలకు గర్వకారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,శివ,సతీష్, మమత,విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్ విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు అన్యాయం జరిగింది అని ఆర్ డి ఓ ను కలిసి గోడు వెళ్లబుచ్చుకున్న రైతులు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 24,(ప్రజాజ్యోతి జగిత్యాల మండలం కల్లెడ గ్రామ రైతులకు సంబంధించిన భూములు నేషనల్ హైవే 63 విస్తరణ లో కోల్పోతున్న సందర్భంగా కబ్జాలో ఉన్న రైతులు పేర్లు రాకుండా ఓనర్ నాట్ ఐడెంటిఫైడ్ అని రావడం తో తమకు అన్యాయం జరిగింది అని కల్లెడ గ్రామ రైతులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలవగా స్పందించిన ఎమ్మెల్యే కల్లెడ గ్రామ రైతులతో కలిసి ఆర్డీఓ మధుసూదన్ ని వారి కార్యాలయంలో కలిసి కల్లెడ గ్రామ రైతులకు నేషనల్ హైవే 63లో భూములు కోల్పోతున్న సందర్భంగా ఓనర్ నాట్ ఐడెంటిఫైడ్ అని వచ్చిన వాటికి



తిరిగి రీ సర్వే నిర్వహించి అర్హులైన భూమి కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం చెల్లించే విధంగా చొరవ తీసుకోవాలని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఆర్ డి వో మధుసూదన్ ని కోరిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరశురామ్ గౌడ్,సీనియర్ నాయకులు మహేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ మహేశ్వర్ రావు,నాయకులు హరి కిషన్ రావు,రాజన్న,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ పట్నాలకు మంత్రి అడ్లూరికి ఆహ్వానం

బుగ్గారం డిసెంబర్ 24(ప్రజాజ్యోతి): బుగ్గారం మండల కేంద్రంలో ఈనెల 26 నుండి 30 వరకు ఘనంగా నిర్వహించనున్న బుగ్గారం ఎల్లమ్మ పట్నాల పండుగకు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను బుధవారం బుగ్గారం గౌడ సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, శతాబ్దాల



చరిత్ర కలిగిన ఎల్లమ్మ పట్నాల పండుగను ప్రతిఏటా భక్తిశ్రద్ధలతో, గ్రామీణ సంస్కృతి పరిరక్షణకు ప్రతీకగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పండుగను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆహ్వానాన్ని స్వీకరించి మాట్లాడుతూ పండుగ విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. గ్రామీణ దేవాలయాలు, జానపద సంప్రదాయాలు మన సంస్కృతికి మూలస్తంభాలని పేర్కొంటూ, అవకాశం దొరికితే పండుగకు హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం గౌడ సంఘం నాయకులు, సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కృష వేణి హై స్కూల్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

చొప్పదండి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణం లోని శ్రీ కృష, వేణి హై స్కూల్ లో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి, ఆట పాటలతో చిన్నారుల నృత్యాలతో వివిధ వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా



విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాంబరాజు, ఇంచార్జి మేడి శంబయ్య, విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## గీతా విద్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

చొప్పదండి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణ కేంద్రంలోని గీతా విద్యాలయంలో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు మేరీమాత, శాంటాక్లాస్ వేషధారణలతో అందరిని అలరించారు.



పాఠశాల ప్రిన్సిపల్ లింగారావు మాట్లాడుతూ చిన్నారులతో క్రిస్మస్ వేడుకలు, క్రీస్తు బోధనల గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ శాంతి, కరుణ, ప్రేమతో జీవించాలన్నారు.యేసు క్రీస్తు జననగమనం నేటి ప్రపంచంలో ఆదర్శనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరాటే విజేతను అభినందించిన కోయచలక కాంగ్రెస్ పార్టీ నాయకులు

రఘునాథపాలెం(ప్రజాజ్యోతి): బెంగళూరులో జరిగిన సౌత్ ఇం డియా కరాటే చాంపియన్ షిప్ లో ప్రథమ బహు మతి గెలుచుకున్న రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామానికి చెందిన యాసిన్ కి ఇద్దరు కుమారులు, ఎస్.కే.అద్నాన్ను ఖమ్మం ప్రవేట్ రేసోనన్స్ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతో పాటు కరాటే ఆసక్తితో నేర్చుకోవాలని తపనతో సౌత్ ఇండియా





కరాటే ఛాంపియన్షిప్ లో ప్రథమ బహుమతి పొందాడు, మన గ్రామానికి సంతోషకరమైన విషయం పోటీల్లో విజేతగా నిలిచి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నా అద్నాన్ను, గ్రామ సర్పంచ్ బలుసుపాటి శేషయ్య, ఉప సర్పంచ్ మాధంశెట్టి హనుమంత రావు, పంచాయితీ కార్యాలయంలో సాలవుతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కోయచలక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా ఉపసర్పంచ్ హనుమంతరావు విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడుతూ.కరాటే నేర్చుకోవటం ద్వారా ఆత్మ విశ్వాసం, ఆత్మ స్థైర్యం పెంపొందుతుందనన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి పూర్ణచంద్రరావు, మేళ్లచెరువు రాంప్రసాద్, రమేష్, చెరుకూరి సీతారాములు, అమరం అప్పారావు, మదుపు సత్యనారాయణ, జయరాజు హరి, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, ఏసు కుమార్, తల్లిదండ్రులు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో ముందస్తు





క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ విద్యార్థులకు ఏసుక్రీస్తు జన్మదిన ప్రాముఖ్యతను,శాంతి సందేశాన్ని తెలియజేశారు. చిన్నారులు శాంతాక్లాజ్,దేవదూతల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఉపాధ్యాయులువిద్యార్థులు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు పంచుకున్నారు.

# గంగారం గ్రామ పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం సర్పంచ్ రేవతి

సత్తుపల్లి డిసెంబర్24(ప్రజా జ్యోతి)

గంగారం గ్రామ పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం అని సర్పంచ్ కాకర్ల రేవతి అన్నారు. సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారం చేసిన మూడు రోజుల వ్యవధిలోనే పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి



సారించారు. పాలకవర్గ సభ్యులతో గ్రామంలోని ప్రతి బజారుకు కలుపు మందు పిచ్చికారి చేసి పరిశుభ్రతకు బాటలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగారం అభివృద్ధి ప్రదాత దాసరి వెంకటరామిరెడ్డి(చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు)ఆధ్వర్యంలో ఈ కలుపు మందు పిచకారి చేసినట్టు ఆమె తెలిపారు. పరిశుభ్రత ఉంటేనే రోగాలు దరి చేరవని,ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని, గ్రామంలో ప్రజలకు తెలియజేశారు. ప్రతి మహిళ తన ఇంట్లో చెత్తను ట్రాక్టర్లో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని,దీని ద్వారా పరిశుభ్రత పెరుగుతుందని, చెత్తను ఎక్కడ వేయకుండా మీ ఇంటి ముందుకు వచ్చిన ట్రాక్టర్ లో మాత్రమే వేయాలని,గ్రామస్తులంతా ఇలా పాటిస్తే అభివృద్ధికి బాటలు వేసిన వారు అవుతారని తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో ఏర్పాటు చేసిన నత్తల నివారణ మందులు ఆమె ప్రారంభించారు. పాడి పశువులు,మూగజీవాలకు, గొర్రెలు,మేకలు,నత్తల మందు వేయడం వలన రోగాల భారీ నుండి కాపాడుకోవచ్చని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెజవాడ రాధ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యామాల ముత్యాలరావు, కోలగట్ల చెన్నారావు,వార్డు మెంబర్లు మొగిలిచర్ల మోహనా చారి,వాడే మల్లేశ్వరరావ, కావేటి అప్పారావ, కొత్తపల్లి నేలవేణి,గ్రామ పెద్దలు బందారు మారేశ్వర రావు, బత్తుల నారాయణ ,కోటమర్తి జవహర్లాల్,రాచమల్ల సౌజన్య, సోయం వెంకటేశ్వ్రరావు,ఊకె చలమారావు,దండుగల యేసు,కావేటి వెంకటప్పయ్య,ఈర్లచిన వీరస్వామి,గ్రామస్తులు పాల్గొన్నారు.



# నాణ్యమైన మానవ వనరులతో రాష్ట్ర అభివృద్ధి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- మంచి ఆహారం, మెరుగైన విద్య ప్రతి విద్యార్థికి అందించాలి
- గురుకులాలను జిల్లా అధికారులు రెగ్యులర్ గా తనిఖీలు చేయాలి
- ఇందిరా గిరి జల వికాసం క్రింద ప్రతిపాదనలు తయారు చేయాలి
- ఎప్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు
- జిల్లాలో విద్య, సంక్షేమం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నాణ్యమైన మానవ వనరులతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం నాటికి మధిర నియోజకవర్గ పరిధిలో చేపట్టిన 3 మోడల్ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకుని రావాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలను అభివృద్ధి చేయడంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే మరొక పాఠశాలను వెంటనే ఎంపిక చేయాలని




డిప్యూటీ సీఎం సూచించారు.ఆంగ్లం, మ్యాథ్స్,సైన్స్ సబ్జెక్టు లలో అత్యున్నతమైన బోధన చేసే టీచర్లను గుర్తించి వారి ద్వారా ఆన్ లైన్ పద్ధతిలో 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు.జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు వచ్చే విద్యాసంవత్సరం నాటికి అందుబాటు లోకి తీసుకుని రావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.జనవరి 15 లోపు ఇంటర్ విద్యా సంస్థల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, జిల్లాలో నూతనంగా మంజూరైన 5 జూనియర్ కళాశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గురుకులాలకు సంబంధించి డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం రెగ్యులర్ గా విడుదల చేస్తుందని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు.గురుకులాలో ఉన్న పిల్లలను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నెలకు ఒకసారి విజిట్ చేసి విద్యార్థులకు హెల్త్ కార్డు తయారు చేయాలని అన్నారు. పిల్లలు కొంచెం అనారోగ్యం బారిన పడిన వెంటనే అవసరమైన చికిత్స అందించాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అన్నారు.గురుకులాల సందర్శన సందర్భంగా జిల్లా అధికారులు బోధన పద్ధతులు, నాణ్యమైన ఆహారం, రన్నింగ్ వాటర్, పరిసరాల పరిశుభ్రత, పిల్లల ఆరోగ్యం, అక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. భవిష్యత్తు లో సంక్షేమ హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, అక్కడ ఏమైనా తప్పుడు రిపోర్టులు



అందించినట్లు తెలిస్తే పరిశీలించిన జిల్లా అధికారులపై కూడా చర్యలు తీసుకుంటానని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఆన్ లైన్ పద్ధతిలో స్పెషల్ క్లాస్ తీసుకునేలా ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. గురుకులాలను వీలైనంత వరకు సొంత భవనాలలో నడపాలని, అవసరమైన చోట నూతన హస్టల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు.పిల్లలకు నాణ్యమైన ఆహారం, మంచి నైపుణ్యాలు, నాణ్యమైన సౌకర్యాలు, ఆరోగ్యం, విద్య చిన్నతనం నుండి అందిస్తే మన రాష్ట్రానికి మంచి సంపద సృష్టించే మానవ వనరులు తయారు అవుతారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలను రెన్యువల్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలను చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి రెన్యువల్ చేసిన విద్యాశాఖ అధికారిపై చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు.ఎస్సి, ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి హాస్టల్స్ కు ప్రతి 3 నెలలకు ఒకసారి బిల్స్ చెల్లించడం జరుగుతుందని, దీనికి సంబంధించి అవసరమైన డాక్యుమెంటేషన్ ఎప్పటి కప్పుడు సిద్ధం చేయాలని అన్నారు.ఇందిరా గిరి జల వికాసం క్రింద పోడు పట్టాలు పొందిన లబ్ధిదారులకు సోలార్ పంపు సెట్, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని,ప్రభుత్వ కార్యాలయాల పైన తప్పనిసరిగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలు పథకాలు చివరి లబ్ధిదారుల వరకు చేరుకునేలా అధికారులు పని చేయాలని అన్నారు. ప్రజా సంక్షేమమే అజెండాగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేందుకు విద్యుత్, వ్యవసాయం, విద్య, వైద్యం ఇతర రంగాలలో చేపట్టే పనులు అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అసెంబ్లీలోనే సభ్యులకు ఎఫ్.ఆర్.ఎస్. అమలు చేస్తుందని, అదే విధంగా జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు జవాబుదారీతనంతో పని చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యా, సంక్షేమ కార్యక్రమాల అమలుపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో లక్షా 73 వేల మంది పిల్లలు చదువుతున్నారని,ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా టీచర్ల,విద్యార్థుల హాజరు నమోదులో ఖమ్మం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. యూ.ఐ.డి.సి లో పాఠశాలల వివరాలు అప్ డేట్ చేయడంలో ఖమ్మం జిల్లా 100 శాతం పని చేస్తుందని అన్నారు. డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా కేటాయించిన 7.18 కోట్ల నుంచి నాగులవంచ,మహాదేవపురం,బరిగండ్ల పాడు 3 పాఠశాలల అభివృద్ధి కొరకు చర్యలు చేపట్టామని అన్నారు.ఫోనెటిక్స్ ద్వారా రీడింగ్ స్కిల్స్ విద్యార్థులలో పెంచేందుకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం చేపట్టామని,దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా సంస్థలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం 2 కోట్ల 96 లక్షల మంజూరు చేసిందని, వీటిని మార్చి 2026 లోపు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం ఏటీసీ నిర్మాణం పూర్తి చేసుకున్నామని, మధిర, సత్తుపల్లి ఏటిసి మంజూరు కావడం జరిగిందని, పాలేరు, వైరా నియోజకవర్గాలకు సంబంధించిన ఏటీసీ కేంద్రంకు ప్రభుత్వ పరిపాలన అనుమతులు రావాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. గురుకులాలు, ప్రభుత్వ విద్యాలయాలను తనిఖీ నిర్వహిస్తూ ఆహార నాణ్యత,పరిసరాల పరిశుభ్రత మొదలగు అంశాలను పరిశీలించి ప్రతి వారం రివ్యూ చేసుకుంటున్నామని అన్నారు.జిల్లాలో సంక్షేమ శాఖ ద్వారా నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఫౌండేషన్ కోర్సు వల్ల అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి,మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఐటిడిఏ పిఓ బి.రాహుల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన బాలికల గురుకుల కళాశాలలో
# ఆకస్మికంగా పర్యటించిన డిప్యూటీ సీఎం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక విద్య, వైద్యం, సంక్షేమ రంగాలపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది.ఇందుకుగాను



ఈ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోంది. ప్రభుత్వ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం అందించేందుకు 40% డైట్ చార్జీలు సైతం పెంచింది, ప్రత్యేకంగా మెనూ రూపొందించింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం ఖమ్మం కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం ముగించుకొని మధిర నియోజకవర్గ పర్యటనకు వెళ్లే క్రమంలో ఆకస్మికంగా కొనిజర్ల మండలం తనికెళ్లలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో ఆకస్మికంగా పర్యటించారు. డిప్యూటీ సీఎం కాన్వాయ్ ఒకసారి గా గురుకుల వసతి గృహం వైపు తిరిగింది.డిప్యూటీ సీఎం నేరుగా గురుకుల వసతి గృహంలోకి వెళ్లి మొదట భవనాన్ని పరిశీలించారు, తదుపరి విద్యార్థులు, ప్రిన్సిపల్ తో మాట్లాడారు. విద్యార్థుల సంఖ్య ఎంత ఉంది, మెనూ చార్ట్ ఎక్కడ,మెనూ పాటిస్తున్నారా లంచ్ టైం ఎన్ని గంటలకు ఈరోజు మెనూ ఏంటి ఈ కళాశాలలో చదువుకొని బయటికి వెళ్లిన విద్యార్థినీలు ఏఏ రంగాల్లో స్థిరపడ్డారు తదితర సమాచారం సేకరిస్తున్నారా? లేదా? వంటి వివరాలను ప్రిన్సిపల్ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి డైనింగ్ రూమ్ లోకి వెళ్లి వంట పాత్రలను తనిఖీ చేశారు. ఆ తర్వాత విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. భోజనం సమయంలో విద్యార్థినీలు ఏఏ ప్రాంతాల నుంచి వచ్చారు, స్థానికంగా విద్యాబోధన ఎలా ఉంది, రోజు మెనూ పాటిస్తున్నారా లేదా అనే ప్రశ్నలు వేసి సమాచారం



అడిగి తెలుసుకున్నారు. భోజనాల తదుపరి లైబ్రరీ నీ సందర్శించారు.గ్రూప్ వన్, గ్రూప్ టు వంటి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారా? పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ లైబ్రరీలో ఉందా లేదా? అడిగి తెలుసుకున్నారు. దోమలు రాకుండా సువాసనలు వెదజల్లే అగరవత్తులను విద్యార్థినిలు తయారు చేస్తున్న విధానాన్ని డిప్యూటీ సీఎం పరిశీలించారు.పిల్లలు తయారు చేసే అగరవత్తులను బ్రాండింగ్ చేసి మార్కెట్లో విక్రయించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అనుదీప్ ను ఆదేశించారు.విద్యార్థుల హెల్త్ కార్డులు ఉన్నాయా లేదా అని ప్రశ్నించగా విద్యార్థుల హెల్త్ యాప్ ను స్థానిక ప్రిన్సిపల్ డిప్యూటీ సీఎం కు వివరించారు. చివర్లో విద్యార్థినీలు తాము వేసిన పెయింటింగ్ ను డిప్యూటీ సీఎంకు బహూకరించారు, ఆ తర్వాత డిప్యూటీ సీఎం గురుకులంలో మొక్కలు నాటారు. ఎటువంటి సమాచారం లేకుండా అకస్మాత్తుగా గురుకులంలో పర్యటించడంపై సర్వత్ర ఆసక్తి నెలకుంది.

# క్రిస్టమస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ సున్నం లలిత

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి):

అన్నపురెడ్డిపల్లి మండల ప్రజలకు మాజీ ఎంపీపీ సున్నం లలిత క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ ప్రేమకు, శాంతి సందేశానికి ప్రతీకగా నిలిచిన దైవపుత్రుడు ఏసుక్రీస్తు మానవాళి మేలుకోసం భువికి అవతరించారని పేర్కొన్నారు. ఆయన జన్మదినం సర్వ మానవాళికి ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించే పవిత్ర పర్వదినమని



అన్నారు. ఏసు ప్రభువు బోధించిన ప్రేమ, కరుణ, సేవా భావం నేటి సమాజానికి అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభువుపట్ల దృఢమైన విశ్వాసంతో జీవిస్తూ, సాటి మనుషుల పట్ల దయా దాక్షిణ్యాలు చూపాలని సూచించారు. క్షమాశీలత, సహనంతో జీవించడమే క్రీస్తు మార్గాన్ని అనుసరించినట్లని వివరించారు. దురాలోచనలకు లోనైనవారికి సద్బుద్ధి ప్రసాదించాలని, కష్టాల్లో ఉన్న ప్రజలకు సుఖశాంతులు కలగాలని కరుణామయుడైన ఏసుక్రీస్తును ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచానికి శాంతి సందేశం అందించిన దయామయుడి జన్మదినం సందర్భంగా అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈర్ష్య, అసూయ, ద్వేషాలకు దూరంగా ఉండి, పరస్పర ప్రేమాభిమానాలతో మెలుగుతూ క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆమె పిలుపునిచ్చారు. సమస్త ప్రజలకు ఆరోగ్యం, సుఖసంతోషాలతో కూడిన జీవనం ప్రసాదించాలని ఆ పరమాత్ముడిని ప్రార్థిద్దామని తెలిపారు.

# జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి

జనతా ఫౌండేషన్ నిర్వాకురాలు బేరా లక్ష్మి బుధవారం పాల్వంచ పట్టణ పరిధిలోని గుడిపాడు గ్రామంలో పలువురు వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్లను పంపిణీ






చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనతా ఫౌండేషన్ ద్వారా వచ్చిన నిధులతో నిరుపేదలకు వస్తు రూపంలో గానీ, వైద్య ఖర్చుల కోసం కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, అదేవిధంగా తాను జనత ఫౌండేషన్ ద్వారా తనకున్నంతలో అనేక సేవా కార్యక్రమాలు ప్రభుత్వం పాఠశాల విద్యార్థినిలకు అంతరించి పోతున్న సంస్కృతి సంప్రదాయా కోలాటం నృత్యము,ఉచిత శిక్షణ ,విద్య, వైద్యానికి ఇబ్బందులు పడుతున్న కష్టకాలంలో తనకున్నంతలో స్పందిస్తూ సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యతతో పేదవారి పట్ల మానవత వ్యక్తిత్వంతో సహాయపడాలని లక్ష్యంతో ముందడుగు వేస్తు సమాజ సేవ చేస్తున్నట్లు తెలిపారు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడిపాడు గ్రామానికి చెందిన జివిఎస్ రాష్ట్ర యువజన నాయకులు ఆరమ్ ప్రశాంత్ పాల్గొని మాట్లాడారు, జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేర శ్రీ లక్ష్మీ నిరుపేదలకు, చేయూతనిస్తూ కోలాటం లో ప్రావీణ్యం పొంది అనేకమంది విద్యార్థులను కోలాటంలో ఉచితంగా శిక్షణ ఇస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న జనతా ఫౌండేషన్ నిర్వాకురాలు లక్ష్మికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనత ఫౌండేషన్ సభ్యులు నజియా , లావణ్య , మల్లేష్ , శెట్టిపల్లి సర్పంచ్ కొర్శ వీరబాబు ,, సోడే మధు, బంగారు జాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ట్రెక్కింగ్ ద్వారా యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు ప్రకృతి పట్ల బాధ్యత పెరుగుతుంది

### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి: ట్రెక్కింగ్ చేయడం ద్వారా యువతలో శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు ప్రకృతి పట్ల బాధ్యతాభావం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జిల్లాలో “ఏరు ఫెస్టివల్” కార్యక్రమంలో భాగంగా బుధవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస నగర్‌లో ఉన్న శ్రీ




వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం గుట్టపై ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌తో పాటు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ స్వయంగా పాల్గొని గుట్టపై కొంత దూరం వరకు ట్రెక్కింగ్ చేశారు. ట్రెక్కింగ్ సమయంలో పరిసర ప్రాంతాల్లోని అటవీ సంపద, సహజ ప్రకృతి అందాలను పరిశీలిస్తూ యువతతో కలిసి ఉత్సాహంగా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అనంతరం గుట్టపై ఉన్న హిల్ వ్యూ పాయింట్‌ను సందర్శించి అక్కడి నుంచి పాల్వంచ పట్టణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని సహజ దృశ్యాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతపై అధికారులు యువతతో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆలయ బాధ్యులతో వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాల్వంచ ప్రాంతంలో ఇలాంటి ప్రకృతి సౌందర్యంతో కూడిన పర్యాటక ప్రాంతాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటం గర్వకారణమని తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రకృతికి దగ్గరగా ఉల్లాసంగా గడపడానికి ఇది అత్యంత అనుకూలమైన ప్రదేశమని అన్నారు. యువత, విద్యార్థులు ఇలాంటి ట్రెక్కింగ్ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడమే కాకుండా ప్రకృతి సంరక్షణపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రకృతి ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు “ఏరు ఫెస్టివల్” ద్వారా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పర్యాటక అభివృద్ధి చెందుతుందన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి యం. పరంధామ రెడ్డి, తహసీల్దార్లు దుర్గాప్రసాద్, భగవాన్ రెడ్డి, ఆలయ బాధ్యులు కొత్త వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, టి ఎన్ జి ఓ ప్రతినిధి చైతన్య భార్గవ్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, కోచ్‌లు నాగేంద్ర, కల్యాణ్ (ఆర్చరీ), నబీ (రైఫిల్ షూటింగ్), రమేశ (టైక్వాండో), వివిధ క్రీడాకారులు, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల పాల్వంచ ప్రిన్సిపల్ అనురాధ, పిడి శ్వేత, విద్యార్థులు, ఎన్సిసి, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ కిష్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ డిసెంబర్ 24(ప్రజా జ్యోతి):
గజ్వేల్ మాజీ సర్పంచ్ పోగుల కిష్టయ్య బుధవారం ఉదయం మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసనికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శిం



చిన ప్రగాఢ సానుభూతి తెలిపిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి.వారితో పాటు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గుంటుకు శ్రీనివాస్, న్యాయావాది పార్థసారథి రాజు ఉన్నారు.

## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నికృష్టపు మాటలు

మొదటిపేజీ తరువాయి..

సొంత జిల్లానే దగా చేస్తున్నారు. తెలంగాణ సోయిలేని.. రాష్ట్ర ప్రయోజనాలు రక్షించలేని వ్యక్తి రేవంత్‌రెడ్డి. శాసన సభలో.. జనసభలో ప్రతిచోటా కాంగ్రెస్ జలద్రోహాన్ని ఎండగడతాం. జనం అన్నీ గమనిస్తున్నారు.. సందర్భం వచ్చినప్పుడు తొక్కి నారతీస్తారు' అని కేటీఆర్ అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో 750 మందికి పైగా రైతులు మరణించినా సీఎం రేవంత్ రెడ్డికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని కేటీఆర్ విమర్శించారు. పంట కొనే దిక్కులేక కొనుగోలు కేంద్రం వద్దే జమ్మన్న అనే రైతు గుండెపోటుతో కుప్పకూలి మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని కలుకుంట్ల మొక్కజొన్న కేంద్రం వద్ద జరిగిన ఈ ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే అని చెప్పారు. నాలుగు రోజులుగా పడిగాపులు పడుతున్నా కూడా మొక్కజొన్న పంట కొనకుండా కాంగ్రెస్ సర్కారు అన్నదాత నిండు ప్రాణాన్ని బలితీసుకుందన్నారు. ఓ వైపు పెట్టుబడి సాయం అందక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మరోవైపు భారీ వర్షాలతో పంట నష్టపోయినా కూడా కనీసం పరిహారం అందక కౌలు రైతులు సైతం బలవన్మరణాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇంకోవైపు పనికిరాని యాప్‌లతో యూరియా అందక అన్నదాతలు మళ్లీ ఈ సీజన్‌లోనూ అష్టకష్టాలు పడుతున్నారన్నారు. దేళ్లపాటు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చి.. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిన ఈ పాపం ఊరికే పోదని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్న రైతుల కష్టాలు తీర్చేందుకు ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మొద్దు నిద్ర వీడాలని అన్నారు. ముఖ్యమంత్రి నిర్వాకంతో ఇవాళ గుండె పగిలి మరణించిన జమ్మన్న కుటుంబానికి రూ.25లక్షల పరిహారం అందిచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## మేడ రం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి



కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా.ఈ సారిగా నూతనంగా నిర్మించిన గద్దెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను సమ్మక్క-సారలమ్మ గద్దెలు ఉండే వరుసలోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గద్దెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో వెదురు బొంగులతో డెకరేషన్ చేస్తారు.

# నేనున్నంత కాలం.. నీకు అధికారం కల్లే

మొదటిపేజీ తరువాయి..

మెదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా అంటూ ఘాటైన విమర్శలు చేశారు.

పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడవని విమర్శించారు. స్థిరాస్తి వ్యాపారం దందా చేస్తున్నానని కేసీఆర్ ఆరోపిస్తున్నారు. ఇదేం పాస్‌పోర్టు బ్రోకర్ వ్యవహారం కాదు. దుబాయ్ పంపుతామని ఎవరినీ మోసం చేయలేదు.

రియల్ ఎస్టేట్ వ్యాపారంతో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మరో వైపు.. హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం పడిపోయిందని కేటీఆర్ చెబుతున్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేయం.. ఎవరి పాపాన వారు పోతారని వదిలేశాం. మైకు ముందుకు రావట్లేదు.. దాక్కున్నానని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. నువ్వెంత.. నీ స్థాయి ఎంత? తండ్రి పేరు చెప్పుకొని బతుకుతున్నావు. ఏపీలో చదువుకున్న కేటీఆర్‌కు తెలంగాణ గురించి ఏం తెలుసు? మా ఊరికొస్తావా? మీ ఊరికి రావాలా? ఎవరు భయపడుతున్నారో తెలుస్తుంది. గజ్వేల్‌లో లక్షలాది మంది కార్యకర్తలతో నిరసన చేపడితో పాతాళానికి వెళ్లారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. కొడంగల్



బిడ్డగా ఈ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం... వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కల. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చాం. కంటోన్మెంట్‌లో బండకేసి కొట్టాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండలో బండ కింద పాతిపెట్టినం. 12,726 పంచాయతీల్లో 8,335 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నాం. ఇన్ని సార్లు ఓడించినా.. ఇంకా నాదే పైచేయి అంటారా? 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తేల్చుకుందాం రండి. ఇప్పటికైనా కేసీఆర్ వయసును గౌరవిస్తాం. ఈనెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. మీరు చెప్పిన అన్ని అంశాలపై చర్చిద్దాం రండి. అసెంబ్లీలో చర్చించకుండా ఫాంహౌస్‌లో నిద్రపోయి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీసుకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదు. నిజమైన చర్చ అసెంబ్లీలో చేద్దాం.. ఎవరు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు వింటారని కేసీఆర్ , ఆయన కుటుంబంపై నిప్పులు చెరిగారు. అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడిన సీఎం, తనను , తన కుటుంబాన్ని గతంలో కేసీఆర్ వేధించారని, జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన పాపాలే ఆయనను వెంటాడుతున్నాయి. జైల్లో పెట్టి ప్రభుత్వ ఖర్చుతో ఆయనకు తిండి పెట్టడం ఎందుకని నేను ఒక్క కేసు కూడా పెట్టకుండా వదిలేశాను. కానీ ఇప్పుడు సోయి లేకుండా మాట్లాడుతూ తోలు తీస్తా అని స్థాయి లేని మాటలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలకు ప్రతిసవాల్ విసురుతూ, 'రా.. నీ చింతమడకకు రమ్మంటావా లేక కొడంగల్ వస్తావా? ఎక్కడైనా తేల్చుకుందాం. మటన్ కొట్టు మస్తాన్ దగ్గర పొట్టేలును కోసిన తర్వాత తోలు తీసే పని కేసీఆర్‌కు ఇమ్మని చెప్పాను. సాయంత్రం వెళ్లేటప్పుడు దావత్ కోసం ముక్కో బొక్కో ఇచ్చి పంపమని సూచించాను. నన్ను గెలికితే నేను మాట్లాడటం మొదలుపెడితే నువ్వు ఉరి వేసుకుని చస్తావు.

మల్లన్న సాగర్‌లో పడి చావాల్సిందే అని అన్నారు. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందనే భయంతో సొంత బిడ్డను, అల్లుడిని వెళ్లగొట్టాడని, సొంత చెల్లెలిని పండుగకు కూడా ఇంటికి పిలవలేని వ్యక్తి తన గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. 'పిడకల మూతి బోడిలింగం లాంటి కేటీఆర్, నువ్వు, నీ జాతి అంతా వచ్చినా నేను భయపడను. మీ రాజకీయం ఏంటో చూపిస్తా, రాసి పెట్టుకో' అని సవాల్ విసిరారు.

సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి , ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో రూ.1.70 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులకు ఒప్పందం కుదరడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం



పాలనలో పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ నోరు జారి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని మందలించారు. ఆయనలా దిగజారి తాము మాట్లాడమని చెప్పుకొచ్చారు. ప్రజలే కేసీఆర్ అండ్ కోకు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా తాము దుర్వినియోగం చేయట్లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులకు అవసరమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందించాలంటే విద్యుత్తు ఎంతో అవసరమని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఫామ్‌హౌస్‌లో కూర్చున్న కేసీఆర్ బయటకు వచ్చి విమర్శిస్తున్నారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత నేడు మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాము సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీమా పథకం అమలు చేస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

## పంచాయితీలకు నజరానా

మొదటిపేజీ తరువాయి..

సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా




వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

మొదటిపేజీ తరువాయి..

కట్టుకుని వచ్చి కాంగ్రెపోళ్లకు ఓటేయాలె' చిల్లర మాటలు మాట్లాడిండు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ భంగపడింది. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100 శాతం విజయాలు దక్కాలి. కానీ కాంగ్రెస్‌కు 64 శాతం ఫలితాలే వచ్చాయి. కాంగ్రెస్ 6 వేల సర్పంచ్ పదవులు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ పదవులు గెలుచుకుంది' అన్నారు.'బీఆర్ఎస్ హయాంల 32 జిల్లాపరిషత్‌లు మనమే గెలిచినం. 10 డీసీసీబీలు, 10 డీసీఎంఎస్‌లు ఉంటే వంద శాతం మనమే గెలిచినం. సర్పంచ్ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం మనమే గెలిచినం. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించింండ్రు ప్రజలు. కాంగ్రెసోళ్లు పైసలు పంచి, సారా పంచి, గూండాగురి చేసినా గూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి 4 వేల మంది సర్పంచ్‌లుగా గెలువడం మామూలు విషయం కాదు. రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లేదు సచ్చిపోయింది అంటడు. కానీ నిద్రల గూడా బీఆర్ఎస్ పార్టీ గురించే కలువరిస్తడు. బీఆర్ఎస్ పార్టీ పేరు తీయకుండా, కేసీఆర్ పేరు తీయకుండా ఎప్పుడన్న మాట్లడుతడా రేవంత్‌రెడ్డి..? మల్ల మీదికెల్లి మేకపోతు గాంభీర్యం. ఓసారి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇగ బీఆర్ఎస్ పని అయిపోయింది. ఇక నుంచి ఆ పార్టీ విత్తనం కూడా మొలకెత్తనియ్యను అని శపథం చేసిండు. కానీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి గుండెల నుంచి 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచులు మొలకెత్తిండ్రు' అని వ్యాఖ్యానించారు. 'నీకు దమ్ముంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టు. కారు గుర్తులేని సర్పంచ్ ఎన్నికలల్లనే



4 వేల మంది గెలిచింద్రు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెడితే అండ్ల కారు గుర్తు ఉంటది. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తు. జనం కారు గుర్తు మీద ఓట్లు గుద్దిగుద్ది సంపుతరు నిన్ను ఏమనుకుంటున్నవో. కారు గుర్తు ఉండే ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది. ఎన్నికలంటేనే రేవంత్‌రెడ్డి గడగడ వణుకుతున్నడు' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో చలి కొరికేస్తోంది

మొదటిపేజీ తరువాయి..

పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వెల్లడించింది. తెలంగాణలోని అదిలాబాద్, కొమరం భీమ్




ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీ వరకు పలు జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. 8 నుంచి 13 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పటాన్ చెరులో 8.4, రాజేంద్ర నగర్‌లో 9.5, హయత్ నగర్‌లో 11.6, బేగంపేటలో 12.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి మొదలైతే.. మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు కూడా చలి తగ్గటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. మరీ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అరకు, పాడేరు, చింతపల్లిలో 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఉదయం పూట మంచు భారీగా కురుస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి విపరీతంగా ఉన్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులతోపాటు శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రత ఈ డిసెంబర్ నెలాఖరు వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## గుజరాత్ నుంచి తీసుకు వచ్చి పిల్లల విక్రయం

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ.4లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందని డీసీపీ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 15 మంది పిల్లలను అమ్మిన ముఠాను



సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. పక్కా ప్రణాళికతో శిశువులను విక్రయిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా నగరంలోని ఎనిమిది ఆస్పత్రులకు ఏజెంట్లుగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా నుంచి ఇద్దరు బాలలను ఎస్వోటీ పోలీసులు కాపాడారు. అంతే కాకుండా ఒక్కొక్క శిశువు అమ్మకం వెనకాల 15 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967